بسم اللہ الرحمن الرحیم   نحمدہ ونصلّی علیٰ رسولہ الکریم   وعلیٰ عبدہ المسیح الموعود

وَلَقَدْ نَصَرَكُمُ اللّٰهُ بِبَدْرٍ وَّأَنْتُمْ أَذِلَّةٌ

సంపుటి 1

సంచిక 1

వార్షిక చందా 300/-రూ॥

వార పత్రిక

# బదర్

ఖాదియాన్

The Weekly BADAR Qadian

www.akhbarbadarqadian.in

సంపాదకులు: సయ్యద్ రసూల్ నియాజ్

ఉపసంపాదకులు: ముహమ్మద్ అక్బర్

గురువారము 10 మార్చి 2016 | 30 జమాదివుల్ ఊలా 1437 హి.ఖ.


## అహ్మదియ్యా వార్తలు

సయ్యద్నా హజ్రత్ అమీరుల్ ముమినీన్ అయ్యదహు తాలా బినస్రిహిల్ అజీజ్ అల్లాహ్ తాలా దయతో క్షేమంగానే యున్నారు. అల్‌హందులిల్లాహ్.

జమాఅత్ సభ్యులు హుజూరె అన్వర్ ఆయురారోగ్యము, ఉన్నత ఆశయాల సాధన, ప్రత్యేక రక్షణ కొరకు దుఆలు కొనసాగించ గలరు. అల్లాహ్ తాలా అనుక్షణం హుజూర్ ను రక్షించుచు సహాయ, సహకారాము అందించుగాక! (ఆమీన్)

اَللّٰهُمَّ اَيِّدْ اِمَامَنَا بِرُوْحِ الْقُدُسِ
وَبَارِكْ لَنَا فِيْ عُمُرِهٖ وَاَمْرِهٖ

✧ వారు చాలా ఉత్సాహంతో విశ్వాసమును ప్రదర్శించి, నా కొరకు చాలా కష్టములను అనుభవించిన విషయంను నేను ఏనాడు మరచిపోలేను. ✧ క్రీ॥ శే॥ హాజీ గారు ఒక పెద్ద జమాఅత్‌నకు నాయకులుగా యుండిరి. వాస్తవానికి వారు మనసులో తమను తాము బైఅత్ పరంపరలో చేర్చుకొనిరి. ✧ ఈ ఖాజి గారు నా ప్రత్యేకమైన మిత్రలలో ఒకరు. సేవకు సదా సిద్ధముగా యున్నారు.

## ఉపదేశములు : హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం

**(9)** నా ధార్మిక మిత్రులు మీర్ అబ్బాస్ అలి లుధ్యాన్వీ గారు: వీరు నా ప్రథమ మిత్రులలో ఒకరు. అల్లాహ్ తాలా అందరికన్న ముందు వీరి హృదయంలో నాపట్ల అభిమానాన్ని కల్గించెను. అంతేకాకుండ పావనప్రథమైన పూర్వీకుల సాంప్రదాయంను అనుసరిస్తు కేవలం అల్లాహ్ అనుగ్రహం కొరకు నన్ను కలుసుకొనుటకు ఖాదియాన్ సందర్శించిన వారిలో వీరే ప్రథములు. వారు చాలా ఉత్సాహంతో విశ్వాసమును ప్రదర్శించిన విషయంను నేను ఏనాడు మరచిపోలేను, అంతేకాక నా గూర్చి వారు చాలా కష్టములను అనుభవించిరి. మరియు తోటి కులస్థులతో అనేక మాటలు వినిరి. మీర్ గారు చాలా ఉన్నతమైన ఆలోచనలు గలవారు మరియు ఆధ్యాత్మిక అనుబంధమును నాతో కల్గిన వారు. వారి స్వచ్ఛతకు గల నిదర్శనము ఈ ఘటన ద్వారా తెలియును. ఒకమారు వారిని గూర్చి اَصْلُهَا ثَابِتٌ وَّفَرْعُهَا فِي السَّمَآءِ అను దైవవాణి అవతరించినది. వారు ఈ పరదేశంలో కేవలం దేవునిపై నమ్మకంతోనే జీవనం కొనసాగించేవారు. వారి యవ్వనంలో 20 సం॥ వరకు ఆంగ్లేయుల కార్యాలయములో ఉద్యోగం చేసిరి. కాని బీదస్థితి మరియు సాధారణ జీవనం వలన వారి ముఖ కవళికలలో ఏనాడు వారు ఆంగ్లం తెలిసిన వారుగా కనిపించే వారు కాదు. వాస్తవానికి వారు చాలా మేధావులు, సూటిగా వ్యవహరించువారు, ఆంతర్యాన్ని గ్రహించువారు, అయినను సాధారణ జీవనంను ఇష్టపడువారు. అందువల్లనే కొందరు అనుమానితుల అనుమానముల వలన వారి హృదయం భాద పడినను వారి విశ్వాస సామర్థ్యం తొందరలోనే వాటిని దూరం చేసినవి.

**(10)** నా ధార్మిక మిత్రులు కీ॥ శే॥ మున్షి అహ్మద్ జాన్ గారు: ప్రస్తుతం నేను చాలా దుఃఖమైన హృదయంతో వారి బాధాకరమైన గాథను వ్రాయవలసి వచ్చినది. నేడు మన ఈ ప్రియ మిత్రులు ఈ లోకంలో లేరు. దయామయుడు, కరుణామయుడైన అల్లాహ్ వారిని స్వర్గలోకమునకు తీసుకవెళ్ళెను. اِنَّا لِلّٰهِ وَاِنَّا اِلَيْهِ رَاجِعُوْنَ وانا بفراقه لمحزونون హాజీ గారు ఒక జమాఅత్‌నకు నాయకుడు. వారి శిష్యులలో మార్గదర్శనం, అనుగ్రహము, అనుకరణ వంటి సాంప్రదయపు ఆనవాళ్ళు విరివిగా కన్పించును. వాస్తవానికి హజ్రత్ గారు నేను బైఅత్ పరంపర కొనసాగించక పూర్వమే పరమపదించినప్పటికి వారిలో గల సుగుణాల దృష్ట్యా వారు అంతకు పూర్వమే హజ్‌కు వెళ్ళుటకు ముందు నాకొక లేఖలో వినయంను ప్రదర్శించుచు వాస్తవానికి వారు స్వయంగా హృదయ పూర్వకంగా బైఅత్ పరంపరలో చేరినట్లు భావించు కొన్నట్లుగా వ్రాసిరి. అందువలనే వారు ఆ లేఖలో సత్పుర్షుల జీవనంపై శ్రద్ధకనబర్చిరి. మరియు తాను క్షమించబడుటకు దుఆను ఆకాంకిక్షెను. మరియు వారు ఇలా వ్రాసిరి మీ దైవ అనుబంధపు నీడలో ఉన్నట్లు నన్ను నేను భావించుకొనుచున్నాను. మరల ఇలా వ్రాసిరి నా జీవితంలో అత్యంత పావనమైన జీవితంను మీ జమాఅత్ లో చేరినందున పొందగల్గినాను. అంతేకాక హృదయాన్ని శంకించుచు తన గడిచిన జీవితంపై ఫిర్యాదు చేయుచు కన్నీరు కల్గించు ఎన్నో ఆవేదభరితమైన పదాలను వారు వ్రాసిరి. ఈ మిత్రుని బాధాకరమైన ఆ చివరి లేఖ నేటికి భద్రపరిచి ఉన్నది. కాని బాధాకరమైన విషయం ఏమిటనగా దైవ గృహపు హజ్ పూర్తి చేసిన పిదప తిరుగు ప్రయాణంలోనే ఆ సేవకుడు అనారోగ్యమునకు గురైనందున వారిని కలుసుకునే అవకాశం లభించలేదు. అంతేకాక కేవలం కొన్ని రోజులలోనే వారి మరణ వార్త వినవలసి వచ్చినది. ఆ వార్త వినడంతోనే ఒక జమాఅత్‌తో ఖాదియాన్‌లో వారి పరోక్ష పార్థివ అంత్యక్రియ ప్రార్థన చేయడం జరిగినది. క్రీ॥శే॥లైన హాజీ గారు సత్యమును బహిర్గపర్చుటలో సాహసమును ప్రదర్శించేవారు. కొందరు అవివేకులు హాజీ గారిని నాతో అనుబంధమును కొనసాగించుట వలన వారి గౌరవమునకు చేటు కల్గునని వారించిరి. కాని వారు మాత్రం తనకు ఎలాంటి గౌరవం, మరియు ఏ శిష్యుని అవసరం లేదని తేల్చి చెప్పిరి. వారి కుమారుడు హాజీ ఇఫ్తిఖార్ అహ్మద్ గారు వారి అడుగు జాడలో నడుచుచు నా పట్ల అమితమైన ప్రేమాభిమానాలు కల్గియున్నారు. మరియు పుణ్యపురుషుల, దైవభీతి గల వారి అనవాళ్ళు వారి ముఖంలో కన్పించును. వారు అతి సాధారణ జీవనంను కొనసాగించుచున్నప్పటికి సేవా కార్యాక్రమాలలో అందరికన్న ఉన్నత స్థాయిలో ఉన్నారు. మరియు మనస్ఫూర్తిగా ఈ దైవమార్గంను అవలంభించుచున్నారు. అల్లాహ్ తాలా వారికి ఆధ్యాత్మిక, ప్రాపంచిక ప్రయోజనాలను ఎల్లప్పుడు చేకూర్చుగాక!

**(11)** నా ధార్మిక మిత్రులు ఖాజి ఖ్వాజా అలి గారు: ఖాజి గారు నా అత్యంత సన్నిహిత మిత్రలలో ఒకరు. ప్రేమ, ఆప్యాయత, విశ్వాసం, స్వచ్ఛత, పవిత్రత యొక్క అనవాళ్ళు వారి ముఖంలో విరివిగా కనువిందు చేయును. సేవ చేయుటకు ఎల్లప్పుడు ఉత్సాహం కనబర్చేవారు. వీరు మీర్ అబ్బాస్ గారి కాలపు పూర్వపు మిత్రులలో ఒకరు. వారు ఎల్లప్పుడు సేవలోనే నిమగ్నమై యుండేవారు. అంతేకాక లుధ్యానాలో ఆరు, ఆరు మాసాలు ఉండుటకు మాకు అవకాశం లభించినప్పుడు ఆ సమయంలో అధిక రోజులు వారే అతిథి మర్యాదల బాధ్యతలను నెరవేర్చేవారు. అంతేగాకా వారికి సాధ్యమైన ప్రతిసారి సానుభూతి, సేవా, మరియు బాధలన్నింటిలో తారతమ్యములు లేకుండ పాలుపంచు కొనేవారు. వాస్తవానికి వారు ప్రారంభము నుండే పరిశుద్ధులైనను నేటి కాలంలో పూర్వం కన్న సమీపులవుచున్నట్లు నేను వారిని చూస్తున్నాను. అంతేకాక నా అలోచనల ప్రకారం వారిలో సత్యవంతపు కాంతి సత్యతలో, మరియు అల్లాహ్‌పై గల భక్తిలో క్రమేణా వృద్ధి చెందుతుంది. మరియు వారు ఆ వృద్ధి వలన తనలో కలిగే ఉన్నతమైన ఆలోచనల వలన అధికంగా పవిత్రతను పొందుచున్నట్లు నాకు తెలియుచున్నది. అంతేకాక ఆధ్యాత్మిక బలహీనతలపై పట్టు సాధించడం జరుగుచున్నది. వారు ప్రాపంచిక పరంగా ఒక సరైన, మరియు దూరదృష్టి కల్గిన వారని నా హృదయం వారిని గూర్చి సాక్ష్యం ఇచ్చుచున్నది. అంతే కాకుండా నా ఆధ్యాత్మిక పరిజ్ఞానం నుండి ఒక భాగమును కూడ వారికి అందించడం జరిగినది. మరియు వారు సంస్కరణలలో ఉన్నతిని చేజిక్కించు కొనుచున్నారు. అందువల్లనే తక్కువ ఆరోపణలు, శ్రేయస్కరమైన ఆలోచనల వైపు వారి దృష్టి మళ్ళుచున్నది. నాదృష్టిలో వారు భయానక తడబడు స్థానమును దాటివేసి ముందుకు కొనసాగిరి.

(ఇజాలే అవ్‌హాం,రుహాని ఖజాయిన్ సంపుటి 3, పుట 527-530)


జమీల్ అహ్మద్ నాసిర్, ప్రింటర్ పబ్లిషర్ గారు ఫజ్లె ఉమర్ ప్రింటింగ్ ప్రెస్ ఖాదియాన్‌లో ముద్రించి అఖ్బారె బదర్ ఖాదియాన్ కార్యాలయము నుండి ప్రచురించిరి. ప్రోపరైటర్, నిగ్రాన్ బదర్ బోర్డ్ ఖాదియాన్

# ఖాతమున్నబియ్యీన్ సరియైన భావము

(హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ప్రవచనములు)

✡ ✡ ✡

"నేను విస్తారముగా ఈ క్రింది విషయములను ముస్లిముల ముందు ఈ దైవ గృహములో స్పష్టముగా తెలుపుచున్నాను. గౌ॥ ఖాతముల్ అన్బియా సల్లల్లాహు అలైహి వసల్లం ఖత్మే నబువ్వత్‌ను నేను విశ్వసిస్తాను. ఖత్మే నబువ్వత్‌ను విశ్వసించని వ్యక్తిని అధర్ముడని, ఇస్లాం నుండి బహిష్కృతుడని భావించెదను." *(తఖ్రీర్ వాజిబుల్ ఈలాన్, తబ్లీఘె రిసాలత్ సంపుటి 2 పుట 44)*

ఖత్మే నబువ్వత్‌ను నమ్మరను ఆరోపణను ఖండించుచు వారిట్లనిరి.

"మేము రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంను ఖాతమున్నబియ్యీన్ అని విశ్వసించమని నాపై, నా జమాఅత్‌పై మోపుచున్న ఆరోపణ ఒక పెద్ద నింద. మేము ఎంత శక్తి, నమ్మకము, జ్ఞానము, అనుభవముతో ఆంహ్రజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను ఖాతముల్ అన్బియా అని నమ్ముతామో, విశ్వసిస్తామో దాని లక్షల వంతు కూడ ఇతరులు నమ్మరు. వారి స్థాయి ఇది కానే కాదు. ఖాతముల్ అన్బియాలో నున్న వాస్తవము, గోప్యతను అర్థము చేసుకొనే చేసుకోరు. వారు తాత ముత్తాతల నుండి కేవలం ఒక పదమును వినియున్నారు. కాని దాని వాస్తవికత వారికి తెలియదు, ఖత్మే నబువ్వత్ ఏమిటో, దానిని విశ్వసించే భావమేమిటో తెలియదు. కాని మేము పూర్తి అనుభవముతో (దానిని అల్లాహ్ తాలా బాగుగా ఎరుగును) ఆంహ్రజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను ఖాతముల్ అన్బియా అని నమ్ముతాము. అల్లాహ్ తాలా ఖత్మే నబువ్వత్ వాస్తవికతను మాకు ఏ విధముగా తెలిపెననగా మాకు త్రాగించిన విజ్ఞాన పానీయముతో మేమొక ప్రత్యేక ఆనందము పొందుతాము. ఈ చెలిమ నుండి త్రాగిన వారు తప్ప దానిని ఎవరు అంచనా వేయలేరు."

*(మల్ఫూజాత్ సంపుటి 1 పుట 241, 242)*

ఇంతే కాక వారు ప్రమాణపూర్వకముగా ఈ ప్రకటన చేసిరి.

"నేను అల్లాహ్ గౌరవ, వైభవ సాక్ష్యముగా చెప్పుచున్నాను. నేను విశ్వాసిని, ముస్లిమును. నేను అల్లాహ్ తఆలా, అతని పుస్తకములు, అతని ప్రవక్తలు, అతని దేవదూతలను, మరణము తరువాతి జీవితమును విశ్వసిస్తాను. మన ప్రవక్త ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లం సర్వ ప్రవక్తలలో ఉత్తములు, ఖాతమున్నబియ్యీన్ అని నా విశ్వాసము."

*(అరబ్బీ పంక్తి అనువాదము: హమామతుల్ బుష్రా పుట 8)*

అహ్మదియ్య జమాఅత్ స్థాపకుల పదములలో అహ్మదియ్య జమాఅత్ ప్రతి సభ్యుడు బహిరంగముగా ఇట్లు డప్పు సాటింపు చేయుచున్నాడు, చేయుచు పోవును.

ہم تو رکھتے ہیں مسلمانوں کا دیں　　دِل سے ہیں خُدّامِ ختم المرسلیں

మేము ముస్లిముల ధర్మమును పాటిస్తాము. మనస్ఫూర్తిగా మేము ఖత్ముల్ ముర్సలీం సేవకులము.

شرک اور بدعت سے ہم بےزار ہیں　　خاک راہِ احمد مختارؐ ہیں!

అన్యారాధన, దురాచారమును మేము ద్వేషిస్తాము. మేము సర్వాధికారి అహ్మద్ (సల్లం) మార్గ ధూలిమి.

تم ہمیں دیتے ہو کافر کا خطاب　　کیوں نہیں لوگو تمہیں خوفِ عقاب

(ఓ వ్యితిరేకులారా!) మాకు మీరు అవిశ్వాస బిరుదునిస్తారు. మీకు శిక్ష గురించి ఎందుకు భయము లేదు.

"ఆంహ్రజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంపైనే ప్రవక్తృత్వ విశిష్టతలన్ని ముగిసినవని నేను ఎంతో నమ్మకము, దావాతో చెప్పుచున్నాను. వారికి వ్యతిరేకంగా ఒక సంస్థను స్థాపించు వ్యక్తి అసత్యుడు, మోసకారి. ఆంహ్రజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తరువాత మరొకరిని ప్రవక్తగా విశ్వసించుచు వారి ఖత్మే నబువ్వత్‌ను ముక్కలు చేయు వ్యక్తి శాపితుడని నేను స్పష్టముగా తెలుపుచున్నాను. అందుకే అదే ముహమ్మదీయ ప్రవక్తృత్వ ముద్ర లేని వ్యక్తి ఆంహ్రజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తరువాత ప్రవక్తగా వచ్చే ఆస్కారం లేదు. మా వ్యతిరేక ముస్లిములు పొరపాటు పడి ఖత్మే నబువ్వత్‌ను విడిచి ఇస్రాయీలీ ప్రవక్తను ఆకాశము నుండి దింపుచున్నారు. నేను తెలుపునదేమనగా ఆంహ్రజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం పవిత్ర శక్తి, వారి శాశ్వత ప్రవక్తృత్వ చిన్నపాటి మహిమ ఏమనగా 13 వందల సం॥ల తరువాత కూడ వారి శిక్షణ, బోధనతో మసీహ్ మౌవూద్ వారి సమాజములో అదే ప్రవక్తృత్వ ముద్రను తీసుకొని వచ్చును. ఇది అవిశ్వాసమైనచో నేను ఈ అవిశ్వాసమును ఆశింతును. కాని వీరి తెలివి చీకటి పాలయ్యెను. ప్రవక్తృత్వ కాంతిలోని ఏ భాగము వీరికి లభించలేదు. కనుక దీనిని అర్థము చేసుకోలేరు. దీనిని అవిశ్వాసమని నిర్ణయించుచున్నారు. వాస్తవానికి దీనితో ఆంహ్రజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం విశిష్టత, వారి జీవిత సాక్ష్యము లభించును." *(అల్‌హకమ్:10 జూన్ 1905:పుట2)*

"వైభవోపేతుడైన అల్లాహ్ తాలా ఆంహ్రజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను ఖాతమ్ గల వారిగా చేసెను. అనగా విశిష్టతలు ప్రసాదించే ముద్ర అందించెను. ఇది మరో ప్రవక్తకు నొసంగబడలేదు. అందుకే వారి పేరు ఖాతమున్నబియ్యీన్ అయినది. వారి ఆధ్యాత్మిక దృష్టి ప్రవక్తను సిద్ధము చేయును. ఈ పవిత్ర శక్తి మరెవ్వరికి లభించలేదు."

*(హాఖియా హఖీఖతుల్ వహీ : పుట 97)*

"ఒక సమాజపు వ్యక్తి కేవలము ఆంహ్రజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అనుకరణ వలన దైవవాణి, సువార్తవాణి ప్రవక్తృత్వ స్థాయి పొందినచో, సందేశహరుని పేరుతో సత్కరించబడినచో దీని వలన ప్రవక్తృత్వ ముద్ర తొలగిపోదు. ఎందుకనగా అతను సమాజపు వ్యక్తి, అతని స్వంత ఉనికి ఏమియును లేదు. అతని విశిష్టత అతను అనుసరించిన ప్రవక్త విశిష్టత. అతడు ప్రవక్త మాత్రమే అనబడదు, ప్రవక్త, సమాజపు వ్యక్తి అని అనబడును. కాని సమాజపు వ్యక్తి కాని ప్రవక్త వచ్చినచో ఖత్మే నబువ్వత్‌నకు విరుద్ధము ఏర్పడును." *(చశ్మ మసీహీ: 69 హాషియా)*

"నూతన శాసన ఆదేశములతో కూడిన ప్రవక్తృత్వము మాత్రమే అంతమైనది లేదా ఆంహ్రజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అనుకరణను వీడి ప్రకటించబడని దావా. కాని ఒక వ్యక్తిని దైవవాణిలో అల్లాహ్ తఆలా సమాజపు వ్యక్తిగా అభివర్ణించగా రెండవ వైపు అతని పేరు సందేశహరుడని నిర్ణయించినచో ఈ దావా పవిత్ర ఖుర్‌ఆన్‌నకు విరుద్ధము కాదు. ఎందుకనగా ఈ ప్రవక్తృత్వము సమాజపు వ్యక్తి అయినందున ఆంహ్రజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రవక్తృత్వమునకు ఛాయగా యుండును. పూర్తి స్థాయి స్వతంత్ర ప్రవక్తృత్వము కాదు." *(జమీమ బరాహీనె అహ్మదియ్య 5వ భాగము పుట 177-178)*

తమ ప్రవక్తృత్వ బిరుదు గురించి వారిట్లనిరి. "ఈ సత్కారము ఆంహ్రజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అనుకరణతో నాకు లభించినది. నేను ఆంహ్రజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సమాజ వ్యక్తిని కానిచో, వారిని అనుకరించనిచో ప్రపంచములోని పర్వతములకు సమానంగా నా కర్మలు యుండినను ఈ దైవవాణి సత్కారము పొందేవాడిని కాదు. ఎందుకనగా ఇప్పుడు ముహమ్మదీయ ప్రవక్తృత్వము తప్ప మిగతా ప్రవక్తృత్వములన్నియు అంతమైనవి. శాసనముతో కూడిన ఏ సందేశహరుడు రాలేదు. కాని ముందుగానే సమాజపు వ్యక్తి అయిన శాసనరహిత సందేశహరుడు రావచ్చును. ఇదే తరహాలో నేను సమాజపు వ్యక్తిని, ప్రవక్తను కూడ."

*(తజల్లియాతె ఇలాహియ్య : పుట 24)*

"అల్లాహ్ తాలా పదే పదే నాకిట్లు వార్తనందించెను. అతడు నాకు ఎంతో గొప్పతనము ప్రసాదించును, నా ప్రేమను హృదయములలో నాటును, నా సంస్థ ప్రజలు విద్య, విజ్ఞానములో ఎంత నైపుణ్యము చెందుదురనగా తమ సత్య జ్యోతి, తమ నిదర్శనములు, తమ సంకేతములతో అందరిని అసమాధనపరచుదురు. ప్రతి జాతి ఈ చెలిమ నుండి నీరు త్రాగును. ఈ సంస్థ ఎంతో వేగముగా పెరుగును, వ్యాపించును. తుదకు భూమిని ఆవహించుకొనును. మధ్యలో అనేక ఆటంకములు ఏర్పడును. ఆపదలు వచ్చును. కాని అల్లాహ్ తఆలా అన్నిటిని మధ్యలో నుండి తొలగించును. తన వాగ్దానమును పూర్తి చేయును. అల్లాహ్ తఆలా నన్ను ఉద్దేశించి ఇట్లు తెలిపెను. రాజులు నీ వస్త్రముల నుండి శుభములు పొందు విధముగా నేను నీకు శుభము వెనుక శుభము ప్రసాదింతును.

కనుక ఓ వినువారు వినుము! ఈ విషయములను గుర్తుచుకొనుము! ఈ భవిష్యవాణీలను తమ పెట్టెలలో భద్రపరచుకొనుము! ఇది అల్లాహ్ తఆలా వాఖ్యము. ఒక రోజు పూర్తి అగును."

*(తజల్లియాతె ఇలాహియ్య : పుట 21-23)*

# జుమా ప్రసంగము

పుణ్యము చేసి అల్లాహ్ తాలా సామిప్యమును పొందు కోరిక ప్రతి ఒక్కరిలో యుండును. ప్రీతిని పొందుటకు మీరు పుణ్యము చేయదలచినచో పుణ్యము త్యాగమును ఆశించునని అల్లాహ్ తాలా విశ్వాసులకు ఈ సూక్తి (ఆలె ఇమ్రాన్: 93)లో సూచించెను. అల్లాహ్ తాలా ప్రీతిని పొందుటకు త్యాగము చేయుము. మీరు లబ్ది, లాభము పొందుచున్న, మీకు అతి ప్రియమైన దానిని త్యాగము చేయుము.

కాని నేటి ప్రాపంచిక కాలములో నూతన టెక్నాలజీ ప్రపంచములోని వివిధ దేశములలో నివసించుచున్న మానవులను దగ్గరికి చేయడమే కాక ఈ టెక్నాలజీ, ఆర్థిక విధానము కోరికలను కూడ చాలా వరకు పెంచినది. ఎవరి వద్ద అధిక ధనము గలదను విషయమును పక్కకు పెట్టగా విపరీత కోరికల, రూపాయల ప్రేమ, దానిని పొందు ప్రయత్నము ఆయా సౌకర్యముల నుండి ప్రయోజనము పొందుటకు, ప్రపంచములోని ఏ దేశములోను గల వినోద వస్తువుల వరకు చేరుటకు తీవ్ర స్థాయికి చేరినది.

ఈ కాలములో కూడ పవిత్ర ఖుర్ఆన్ బోధన తెలిసి, దానిని ఆచరించుటకు ప్రయత్నించువారున్నారని ప్రపంచానికి తెలియదు. ఈ కాలములో కూడ నిజమైన పుణ్యమును పొందుటకు ప్రయత్నించువారున్నారు. ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం స్వచ్ఛమైన ప్రేమికుని, వర్తమాన ఇమామ్‌తో కలిసి నిజమైన పుణ్యము పొందు జ్ఞానము పొందినవారే వీరు. పుణ్యపు ప్రకాశించు గోపురములు అనగా ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం నుండి లబ్ది పొందిన, విచిత్ర ప్రామాణిక త్యాగములు చేసిన (అనుచరుల) నుండి సన్మార్గముల మార్గదర్శనము పొందిరి.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సిద్ధపరచిన జమాఅత్ ఈ విషయములను కేవలం విని, ముఖము మరో వైపు త్రిప్పుకొని విస్మరించలేదు. ఈ మాటలను వినిన తరువాత త్యాగ ప్రామాణికములను నెలకొల్పిరి. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం స్వయముగా ఎన్నో చోట్ల, అనేక సమావేశములలో ఈ విషయమును ప్రస్తావించిరి.

నేను చెప్పినట్లు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం జమాఅత్‌లోని పురుషులు కూడ, స్త్రీలు కూడ, బాలలు కూడ నేడు కూడ విధేయత, విశ్వసనీయతలో ముందున్నారు. కొన్ని చోట్ల, కొన్ని ప్రత్యేక ప్రాంతములలోనే కాదు ఇటువంటి వేల సామెతలు గలవు. ప్రపంచములోని వివిధ దేశములలో వ్యాపించియున్నవి. వీరికి لَنۡ تَنَالُوا الۡبِرَّ حَتّٰی تُنۡفِقُوۡا مِمَّا تُحِبُّوۡنَ నిజమైన భావము కలిగియున్నారు. వీరు త్యాగములలో ముందడగు వేయుచున్నారు. వీరిలో పాతవారు కూడ యున్నారు, ప్రపంచములోని వివిధ దేశములలో వినమ్రత, విశ్వసనీయతలో ముందున్న అహ్మదీయుల ధన త్యాగమునకు చెందిన విశ్వాసభరిత సంఘటనల హృదయపూర్వక ప్రస్తావన. ప్రపంచములోని ప్రతి కోణములో అల్లాహ్ తాలా త్యాగ స్ఫూర్తిని అర్థము చేసుకొను ఇటువంటి విధేయులను హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) నకు అందించుచున్నాడు. ఈ స్ఫూర్తి రోజు రోజుకు పెరుగుగాక! అందరు ధర్మబద్ధతలో ప్రగతి చెందుగాక!

తహ్రీకె జదీద్ 82వ ఆర్థిక సంవత్సర ప్రారంభ ప్రకటన

గత సం॥ తహ్రీకె జదీద్ ఆర్థిక వ్యవస్థలో 92 లక్షల 17 వేల 800 పౌండ్ల వసూలు

ధన త్యాగములో పాకిస్తాన్ ప్రథమ స్థానములో నిలిచెను

పాకిస్తాన్ తరువాత జర్మని ప్రథమ, ఇంగ్లాండ్ ద్వితీయ, అమెరికా తృతీయ స్థానములో నలిచినవి.

స్థానిక కరెన్సీ ప్రకారము ఆఫ్రీకా దేశములలో ఘానా అన్నిటికంటే ఎక్కువ వసూలు చేసినది.

ఈ సం॥ ఒక లక్ష సభ్యులు క్రొత్తగా చేరినారు.

తహ్రీకె జదీద్ ధన త్యాగములో వివిధ దేశముల, జమాఅత్‌ల సమీక్ష

పాల్గొను వీరందరి ధన, ప్రాణములలో అల్లాహ్ తాలా అనంత శుభము కలిగించుగాక! వారిని విధేయత, విశ్వసనీయతలో పెంచుగాక!

**సయ్యిద్నా అమీరుల్ మొమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ. 06 నవంబర్ 2015 (06 నబువ్వత్ 1394 హి.షు) తేదీన మస్జిద్ బైతుల్ ఫుతూహ్, లండన్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా.**

أَشۡهَدُ أَنۡ لَّا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحۡدَهٗ لَا شَرِيۡكَ لَهٗ وَأَشۡهَدُ أَنَّ مُحَمَّدًا عَبۡدُهٗ وَرَسُوۡلُهٗ

أَمَّا بَعۡدُ فَأَعُوۡذُ بِاللّٰهِ مِنَ الشَّيۡطٰنِ الرَّجِيۡمِ - بِسۡمِ اللّٰهِ الرَّحۡمٰنِ الرَّحِيۡمِ

اَلۡحَمۡدُ لِلّٰهِ رَبِّ الۡعٰلَمِيۡنَ۔ اَلرَّحۡمٰنِ الرَّحِيۡمِ۔ مٰلِكِ يَوۡمِ الدِّيۡنِ۔

اِيَّاكَ نَعۡبُدُ وَاِيَّاكَ نَسۡتَعِيۡنُ۔ اِهۡدِنَا الصِّرَاطَ الۡمُسۡتَقِيۡمَ۔

صِرَاطَ الَّذِيۡنَ اَنۡعَمۡتَ عَلَيۡهِمۡ غَيۡرِ الۡمَغۡضُوۡبِ عَلَيۡهِمۡ وَلَا الضَّآلِّيۡنَ۔

لَنۡ تَنَالُوا الۡبِرَّ حَتّٰی تُنۡفِقُوۡا مِمَّا تُحِبُّوۡنَ ۬ؕ وَمَا تُنۡفِقُوۡا مِنۡ شَیۡءٍ فَاِنَّ اللّٰهَ بِهٖ عَلِيۡمٌ

(ఆలె ఇమ్రాన్: 93) అనగా మీకు అత్యంత ప్రీతికరమైన దానిని మీరు ధర్మ మార్గమున వినియోగించనంత వరకు పుణ్యమును పొందలేరు. మీరేది వినియోగించినను అల్లాహ్ దానిని నిశ్చయముగా బాగుగా ఎరుగును.

తషహ్హుద్, తఅవ్వుజ్, తస్మియ, సూర ఫాతిహా పఠనానంతరం హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఆలె ఇమ్రాన్ అధ్యాయములోని 93వ సూక్తిని పఠించిరి.

لَنۡ تَنَالُوا الۡبِرَّ حَتّٰی تُنۡفِقُوۡا مِمَّا تُحِبُّوۡنَ وَمَا تُنۡفِقُوۡا مِنۡ شَیۡءٍ فَاِنَّ اللّٰهَ بِهٖ عَلِيۡمٌ

అనగా మీకు అత్యంత ప్రీతికరమైన దానిని మీరు ధర్మ మార్గమున వినియోగించనంత వరకు పుణ్యమును పొందలేరు. మీరేది వినియోగించినను అల్లాహ్ దానిని నిశ్చయముగా బాగుగా ఎరుగును.

పుణ్యము చేసి అల్లాహ్ తాలా సామిప్యమును పొందు కోరిక ప్రతి ఒక్కరిలో యుండును. అల్లాహ్ తాలా ప్రీతిని పొందుటకు మీరు పుణ్యము చేయదలచినచో పుణ్యము త్యాగమును ఆశించునని అల్లాహ్ తాలా విశ్వాసులకు సూచించెను. అల్లాహ్ తాలా ప్రీతిని పొందుటకు త్యాగము చేయుము. మీరు లబ్ది, లాభము పొందుచున్న, మీకు అతి ప్రియమైన దానిని త్యాగము చేయుము. మీకు సుఖము, సౌకర్యము కలిగించుచున్న వస్తువును త్యాగము చేయుము. మీ పిల్లల భవిష్యత్తును చక్కదిద్దుటకు కారణమైన దానిని త్యాగము చేయుము. ఈ త్యాగములన్నియు సాధారణ త్యాగములు కావు. మానవునికి ధనము సదా ప్రియమైనదే. బంగారము, వెండి, పశువులు, పంటపొలాలు, తోటలను అల్లాహ్ తాలా కూడ ప్రస్తావించినాడు. ఇవన్నియు మానవునికి ఇష్టమైనవే. ఇవి మానవునికి గర్వ కారణము. ఇతడు వీటి వలన గర్వపడును. కాని నేటి ప్రాపంచిక కాలములో నూతన టెక్నాలజీ ప్రపంచములోని వివిధ దేశములలో నివసించుచున్న మానవులను దగ్గరికి

చేయడమే కాక ఈ టెక్నాలజీ, ఆర్థిక విధానము కోరికలను కూడ చాలా వరకు పెంచినది. ఎవరి వద్ద అధిక ధనము గలదను విషయమును పక్కకు పెట్టగా విపరీత కోరికల, రూపాయల ప్రేమ, దానిని పొందు ప్రయత్నము ఆయా సౌకర్యముల నుండి ప్రయోజనము పొందుటకు, ప్రపంచములోని ఏ దేశములోను గల వినోద వస్తువుల వరకు చేరుటకు తీవ్ర స్థాయికి చేరినది. అనుకోకుండా ఈ దేశ పరిస్థితులు చెడిపోయినచో లేదా యుద్ధ పరిస్థితి ఏర్పడినచో ఇక్కడ నివసించుచున్న వారి పరిస్థితి ఊహకందని విధముగా యుండును. ఇదొక పరోక్ష విషయమును ప్రస్తావించినాను. ప్రతి శ్రేణిలో ధనమును ప్రేమించుట, జీవిత అవసరాల పేరిట క్రొత్త క్రొత్త వస్తువుల ఆశ ఆకాశానికి చేరెను. మీడియా వలన, వ్యాపార విస్తారము వలన నిరుపేద లేదా తక్కువ ప్రగతి చెందిన దేశములలో నివసించుచున్న వారికి కూడ ప్రగతి చెందిన దేశములలో గల ఈ సౌకర్యముల విషయము తెలుసు. ఈ దేశములలో కూడ చాలా బీదలను వీడినా మధ్య తరగతి పౌరుల కోరికలు, ప్రాధాన్యాలు క్రొత్త క్రొత్త విషయములను పొందుట వైపు దృష్టి కలిగినది. ఏది ఏమైనప్పటికి ఇహలోక కోరిక శిఖరానికి చేరినది. ఈ స్థితులలో మీకు ప్రియమైన వస్తువులను పుణ్యమును పొందుటకు ఖర్చు చేయుము, తమ కోరికలను త్యాగము చేయుము, తమ సౌకర్యములను త్యాగము చేయుమను మాటలు ఒక ప్రాపంచికుని దృష్టిలో విచిత్రమైనవి. ఇవన్ని గడిచిన నిరర్థకమైన విషయములని ఒక ప్రాపంచికుడు అనును. సరే మీరు కొంత బీదల కొరకు కూడ ఖర్చు చేయుము, కొంత సహాయము చేయుము, కొంత స్వచ్ఛంద సంస్థలో ఇవ్వుమని అనును. కాని మీకు అత్యంత ప్రియమైన దానిని ఖర్చుము, తమ కోరికలను అణగదొక్కుముఖు, ఇతరుల కోరికల కొరకు త్యాగము చేయుము, ధర్మము కొరకు త్యాగము చేయుమనుట హాస్యాస్పదం.

కాని ఈ కాలములో కూడ పవిత్ర ఖుర్ఆన్ బోధన తెలిసి, దానిని ఆచరించుటకు ప్రయత్నించువారున్నారని ప్రపంచానికి తెలియదు. ఈ కాలములో కూడ నిజమైన పుణ్యమును పొందుటకు ప్రయత్నించువారున్నారు. అనగా ఇతరులకు త్యాగ శిఖరమైన పుణ్యమునకు ప్రయత్నించువారున్నారు. ఇతరులకు లబ్ధి చేకూర్చుటకు సదా వ్యాకులత కలిగించు పుణ్యమునకు కృషి చేయుదురు. ధర్మమును వ్యాపింపజేయుటకు తమ ధనము, ప్రాణము, సమయమును త్యాగము చేయు ప్రామిణికమును ఆశించు పుణ్యము చేయుటకు ప్రయత్నింతురు. విధేయతలో పెంచు పుణ్యము చేయుటకు ప్రయత్నింతురు. ఆ విధేయతను పాటించుటకు నాకేది ఇష్టమైనదో అని చూడరు. ఆ సమయమున అన్నిటికంటే ప్రియమైనది కేవలము అల్లాహ్ తాలా ఆజ్ఞ విధేయతే. ధర్మబద్ధతలో పెంచు పుణ్యమునకు ప్రయత్నింతురు. వారెవరో ప్రపంచములోని అధికులకు తెలియదు. ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం స్వచ్ఛమైన ప్రేమికుని, వర్తమాన ఇమామ్‌తో కలిసి నిజమైన పుణ్యము పొందు జ్ఞానము పొందినవారే వీరు. పుణ్యపు ప్రకాశించు గోపురములు అనగా ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం నుండి లబ్ధి పొందిన, విచిత్ర ప్రామాణిక త్యాగములు చేసిన (అనుచరుల) నుండి సన్మార్గముల మార్గదర్శనము పొందిరి.

ఒక హదీసులో ఇట్లు గలదు. لَنْ تَنَالُوا الْبِرَّ حَتّٰى تُنْفِقُوْا مِمَّا تُحِبُّوْنَ అను సూక్తి అవతరించినప్పుడు మదీనా అన్సారులలో ఒకరైన హజ్రత్ అబూతల్హా అన్సారీ ఎంతో ధనికులు. వారికి ఖర్జూర తోటలుండెను. వాటిలో బేరూహా అను నామము గల తోట అన్ని తోటల కంటే ఉత్తమమైనదై యుండెను. ఇది హజ్రత్ అబూతల్హాకు ఎంతో ఇష్టమైనది. మస్జిద్ నబ్వీకు చాలా దగ్గరగా యుండెను. ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం కూడ తరచుగా ఈ తోటను సందర్శించేవారు. విషయమేమనగా ఈ సూక్తి అవతరించిన తరువాత ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సేవలో హజ్రత్ అబూతల్హా హాజరై ఇట్లనిరి. నాకు అన్నిటికంటే ప్రియమైన ఆస్తి బేరూహా తోట. దానిని నేను దైవమార్గములో సమర్పించుచున్నాను.

(సహీ బుఖారి కితాబుత్తఫీకసర్ బాబ్ లన్‌తనాలుల్ బిర్ర హత్తా తున్ఫిఖూ మిమ్మా తుహిబ్బూన్ హదీస్ నెం. 4554)

వీరే ప్రకాశవంతమైన నక్షత్రములు. సత్కార్య ద్వారములను నిర్ణయించేవారు. ఈ అనుచరుల సామెతనిచ్చుచు ఈ కాలపు ఇమామ్ మనకు పదే పదే సూచించిరి. వారు అలైహిస్సలాం తమ ఉపదేశములలో పవిత్ర ఖుర్ఆన్ బోధనలను, ఆదేశములను స్పష్టముగా వివరించిరి. పుణ్యములను పొందు అవగాహన, అర్థము అందించిరి. త్యాగముల ప్రామాణికముల గురించి తెలిపిరి. ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అనుచరులు నెలకొల్పిన ఉదాహరణలను ఆచరించాలని సూచించిరి. మసీహ్ మౌవూద్‌ను నమ్మేవారు ఈ ఉదాహరణలను అవలంభించుట తప్పనిసరి అని వారనిరి. కనుక ఒక చోట హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ఇట్లనిరి.

"నిరుపయోగమైన, విలువ లేని వస్తువులను వినియోగించి ఏ వ్యక్తి కూడ సత్కార్య ప్రకటన చేయలేడు. పుణ్య ద్వారము చాలా ఇరుకైనది. పనికిరాని వస్తువులను ఖర్చు చేసి ఎవరు ఇందులో ప్రవేశించలేరని గుర్తుంచుకొనుము. ఎందుకనగా لَنْ تَنَالُوا الْبِرَّ حَتّٰى تُنْفِقُوْا مِمَّا تُحِبُّوْنَ అను సూక్తి గట్టి నిదర్శనముగా యున్నది. అతి ప్రయాతి ప్రియమైన వస్తువులను ఖర్చు చేయనంత వరకు ప్రియుల, చిరంజీవుల స్థాయి లభించదు. బాధను భరించి, నిజమైన పుణ్యము అవలంభించనంత వరకు ఎలా విజయులు, సఫలమగుదురు. గౌరవనీయ అనుచరులు పొందిన స్థాయికి ఉచితముగానే చేరిరా. ప్రాపంచిక బిరుదులను పొందుటకు ఎన్ని ఖర్చులు, కష్టములు భరించిన తరువాతనే మనశ్శాంతి, సంతృప్తి కలిగించని సామాన్య బిరుదు లభించును. హృదయమునకు తృప్తి, శాంతి కలిగించు, దైవ ప్రీతికి చిహ్నమైన రజియల్లాహు అన్‌హు (అల్లాహ్ రాజీ పడిన) అను బిరుదు సులభముగానే లభించినదా. తాత్కాలిక బాధలు భరించనంత వరకు అల్లాహ్ తాలా నిజమైన సంతోషమునకు కారణమైన దైవ ప్రీతి లభించదు. దేవుడు మోసపోడు. దైవ ప్రీతి కొరకు బాధలను లెక్క చేయనివారులు పవిత్రులు. ఎందుకనగా శాశ్వత ఆనంద, శాశ్వత సుఖ కాంతి ఈ తాత్కాలిక బాధ తరువాత విశ్వాసికి లభించును."

(మల్ఫూజాత్ సం॥ 1 పుట 75,76 ఎడిషన్ 1985 ముద్రణ ఇంగ్లాండ్)

ఒక సమావేశములో జమాఅత్‌ను ఉపదేశించుచు సయ్యిద్నా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనిరి.

"ప్రపంచములో మానవుడు ధనమును ఎంతో ప్రేమించును. అందుకే (స్వప్నములో) ఎవరైనా తమ కాలేయమును తీసి మరొకరిచ్చినచో దాని అర్థము ధనమని వ్రాసియున్నది. అందుకే لَنْ تَنَالُوا الْبِرَّ حَتّٰى تُنْفِقُوْا مِمَّا تُحِبُّوْنَ అతి ప్రియమైన వస్తువును మీరు ఖర్చు చేయనంత వరకు ధర్మబద్ధత, విశ్వాసమునకు అనివార్యమైన నిజమైన పుణ్యమును పొందలేరనుటకు ఇదే కారణము. ఎందుకనగా దైవ ప్రాణులతో సహానుభూతి, సత్ప్రవర్తన ఒక పెద్ద భాగము ధనమును ఖర్చు చేయుటను సూచించును. దైవ ప్రాణుల సహాయము విశ్వాస ద్వితీయ భాగము. ఇది లేనిదే విశ్వాసము సంపూర్ణము, పూర్తి కాదు. మానవుడు త్యాగము చేయనిదే ఇతరులకు ఎలా ప్రయోజనము కలిగించగలడు. ఇతరులకు లబ్ధి, ప్రయోజనము కలిగించుటకు త్యాగము తప్పనిసరిసీ సూక్తి لَنْ تَنَالُوا الْبِرَّ حَتّٰى تُنْفِقُوْا مِمَّا تُحِبُّوْنَ లో ఇదే త్యాగ బోధన, మార్గదర్శనము బోధించబడినది. ధనమును దైవమార్గములో ఖర్చు చేయుట కూడ అనుగ్రహము, ధర్మబద్ధతకు ప్రామాణికము, కొలమానము. అబూబకర్ రజియల్లాహు తాలా అన్‌హు జీవితములో అల్లాహ్ కొరకు సమర్పణ ప్రామాణికము ఏముండెననగా రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఒక అవసరమును ప్రకటించినప్పుడు ఇంట్లో యున్న సామాగ్రి మొత్తం తీసుకొని వారు హాజరైరి."

(మల్ఫూజాత్ సం॥ 2 పుట 95,96 ఎడిషన్ 1985 ముద్రణ ఇంగ్లాండ్)

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సిద్ధపరచిన జమాఅత్ ఈ విషయములను కేవలం విని, ముఖము మరో వైపు త్రిప్పుకొని విస్మరించలేదు. ఈ మాటలను వినిన తరువాత త్యాగ ప్రామాణికములను నెలకొల్పిరి. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం స్వయముగా ఎన్నో చోట్ల, అనేక సమావేశములలో ఈ విషయమును ప్రస్తావించిరి. ఒక సందర్భమున వారిట్లనిరి.

"జమాఅత్ త్యాగ ప్రామాణికమును చూచి మన జమాఅత్‌లో చేరిన వందలాది మంది శరీరముపై కష్టముగా దుస్తులుండునని అగుపించును. కష్టముగా చొక్కా లేదా పైజామా వారికి లభించును. వారికి ఎలాంటి ఆస్తులుండవు. కాని వారి అనంత విధేయత, అభిమానము, ప్రేమ, విశ్వసనీయత వలన మనసులో ఒక ఆశ్చర్యము, విచిత్రము కలుగును."

(మల్ఫూజాత్ సం॥ 10 పుట 306 ఎడిషన్ 1985 ముద్రణ ఇంగ్లాండ్)

మరో సమయమున వారిట్లనిరి.

"మన జమాఅత్‌లో ఏర్పడిన అభివృద్ధి, మార్పు నేడు మరొకరిలో ఎక్కడా కనిపించదు."

(మల్ఫూజాత్ సం॥ 10 పుట 243 ఎడిషన్ 1985 ముద్రణ ఇంగ్లాండ్)

వారితో ప్రత్యక్షముగా లబ్ధి పొందువారు ఈ స్థాయిని పొందిరి. వారితో రాజీ పత్రము పొందిరి. కాని ఈ విధేయత, విశ్వసనీయత సమయముతో పాటు అంతమైనదా ? నిశ్చయముగా కాలేదు. నేను చెప్పినట్లు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం జమాఅత్‌లోని పురుషులు కూడ, స్త్రీలు కూడ, బాలలు కూడ నేడు కూడ విధేయత, విశ్వసనీయతలో ముందున్నారు. కొన్ని చోట్ల, కొన్ని ప్రత్యేక ప్రాంతములలోనే కాదు ఇటువంటి వేల సామెతలు గలవు. ప్రపంచములోని వివిధ దేశములలో వ్యాపించియున్నవి. వీరికి لَنْ تَنَالُوا الْبِرَّ حَتّٰى تُنْفِقُوْا مِمَّا تُحِبُّوْنَ నిజమైన భావము కలిగియున్నారు. వీరు త్యాగములలో ముందడగు వేయుచున్నారు. వీరిలో పాతవారు కూడ యున్నారు, అహ్మదియ్యత్‌ను స్వీకరించి కొద్ది కాలమే అయిన క్రొత్తగా ప్రవేశించినవారు కూడ యున్నారు. కొన్ని నెలలు అయినవారు కూడ యున్నారు. అహ్మదియ్యత్‌ను స్వీకరించుముందు ఇహలోక కోరకలకు వారు ప్రాధాన్యతనిచ్చేవారు. కాని అహ్మదియ్యత్ స్వీకరించిన తరువాత తమ ఇష్టమైన

ధనమును లేదా తమ వద్ద యున్నదానిని త్యాగము చేయుటకు సిద్ధమైరి. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సృష్టించిన విప్లవము ఇది. ప్రజల ప్రాధాన్యాలు మారిపోయినవి. వారిని చూచి ఆశ్చర్యము కలుగునను హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం పదములు నేడు కూడ వారి పట్ల పూర్తి అగును. వీరిని త్యాగములను చూచి ఆశ్చర్యము కలుగును. ఈ విధేయుల త్యాగముల కొన్ని ఉదాహరణలను నేనిప్పుడు ప్రస్తావింతును. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తెలిపినట్లు శరీరముపై కష్టముగా దుస్తులుండును. కాని విధేయత, విశ్వసనీయతలో ముందుండురు. దీని గురించి ఒక సామెత ప్రస్తావింతును. ఈ సామెత కూడ ఒక అంధురాలి గురించే యున్నది.

సీరాలియోన్ నుండి మన ముబల్లిఘ్ ఇట్లు వ్రాసిరి. ఇక్కడ మంబారు (Kpangbaru) అను ఒక జమాఅత్ యున్నది. ఇక్కడ ఒక అంధురాలు యున్నారు. వారు 2 వేల లివన్ (Leone) రూ॥ తహ్రీకె జదీద్ చందా వ్రాయించిరి. చందా వసూలు చేయుటకు వారి వద్దకు పోయినప్పుడు వారిట్లనిరి. చందా చెల్లించే విషయములో ఇంతకు ముందు నాకు ఆందోళన కలుగుచున్నది. ఎందుకనగా అంధురాలినైనందున చందా చెల్లించేంత ఆదాయము నాకు లేదు. రెండు వేల లివన్ చందా చెల్లించుట నాకు చాలా కష్టము. కాని నేను వాగ్దానము చేసినందున తప్పక చెల్లింతునని అనిరి. చందా చెల్లించుటకు తమ అహ్మదియేతర సోదరితో నగదును అప్పుగా తీసుకోవాలని వారు సంకల్పించిరి. నీవు అంధురాలివి, నీకు ఆదాయ వనరులున్నవో లేవో కనుక తిరిగి నాకు నగదు చెల్లించేగలవో లేదో నని ఆ సోదరి ఇచ్చేందుకు నిరాకరించెను. కనుక ఆమె దుఆలో నిమగ్నమైరి. ఇంతలోనే ఒక అపరిచితుడు గ్రామమునకు వచ్చెను. ఆమె గృహము బయట కూర్చొనుయుండగా ఆమె ముందటి నుండి పోయెను. ఆమె అతన్ని పిలిచి, ఇట్లనెను. తలపై కప్పుకొనే ఒక వస్త్రము నా వద్ద యున్నది. దానిని 2 వేల లివన్ రూ॥లో మీరు కొనగలరని అనిరి. వీరి అంచనా మేరకు ఆ వస్త్రము 10 నుండి 15 వేల లివన్ ధర పలుకును. ఆ వ్యక్తి ఆశ్చర్యపడి ఇంత అక్కువ ధరలో ఎందుకు విక్రయించుచున్నారని అనెను. అప్పుడా మహిళ ఇట్లనిరి. నేను చందా తహ్రీకె జదీద్ చెల్లించవలసి యున్నది. కాని నా వద్ద ఇప్పుడు అంత నగదు లేదు. ఆ అపరిచితుడు ఆ వస్త్రమును కొనుగోలు చేసి 2 వేల లివన్ రూ॥ ఆ మహిళకు చెల్లించెను. అతడు మంచి వ్యక్తి అయినందున నా తరపున దీనిని మీరే వుంచుకోగలరని ఆ వస్త్రమును కూడ తిరిగి ఇచ్చివేసెను.

సుదూర ప్రాంతమైన ఆఫ్రికాలో నివసించుచున్న ఒక అంధురాలి విధేయత ఇది. నిశ్చయముగా ఈ విధేయత అల్లాహ్ తాలా పుట్టించినదే.

మరికొన్ని సంఘటనలను ప్రవేశపెట్టెదను. భారత దేశములోని రాజస్థాన్ ముబల్లిఘ్ ఇట్లు వ్రాసిరి. బోలాభాలి అను ఒక జమాఅత్ ఇక్కడ యున్నది. 65 సం॥ వయసు గల ఒక మిత్రుడు ఎల్లప్పుడు అనారోగ్యముతో యుండేవారు. వారికెలాంటి ఆదాయము లేదు. ప్రభుత్వము తరపున సంవత్సరమంతా 100 రోజుల పని (పనికి ఆహార పథకం) దొరుకును. ఇంటి ఖర్చులకు వారి భార్య పని చేయును. గృహ స్థితి కూడ ఎంతో దీనంగా యుండెను. విశ్వాసులకు ధన త్యాగము అనివార్యమైనందున నామమాత్రముగా కొంత చెల్లించాలని వారికి సూచించగా వారు 1050 రూ॥ చందా చెల్లించిరి. అప్పుడు నేను చాలా ఆశ్చర్యపడి మీ ఇంటి స్థితులు మంచిగా లేకున్నను ఇంత పెద్ద నగదు ఎందుకు ఇచ్చుచున్నారు. ఈ నగదులోని కొంత వుంచుకోగలరని నేనంటిని. అప్పుడు వారిట్లనిరి. ఇది అల్లాహ్ తాలా కొరకు ప్రోగు చేయబడినందున ఈ నగదు అల్లాహ్‌దే. ఇంత కంటే ఎక్కువ నేను అల్లాహ్ తాలా సన్నిధిలో చెల్లించుటకు నాకు ఆరోగ్యము ప్రసాదించాలని మీరు దుఆ చేయగలరు.

విధేయత, విశ్వసనీయతలో ఎంతో ముందున్న మరో సంఘటన కూడ వినుము. ఇది ధనికులను మేల్కొలుపు నట్టిది. బేనిన్ అమీర్ గారిట్లు వ్రాసిరి. కోతోను జమాఅత్ అధ్యక్షులకు తహ్రీకె జదీద్ చందాదారుల సభ్యుల పట్టిక వారికి పంపితిని. ఒక పాత అహ్మదీయ మిత్రుని పేరు చందా దారులలో వ్రాసియుండెను. వారికి సూచించినప్పుడు మరుసటి రోజు ప్రచార కేంద్రానికి వచ్చి ఇట్లనిరి. ఒక వారము రోజుల నుండి భోజనము చేయని వ్యక్తిని మీరు చూచిరా ? బీదత్వ పరిస్థితి ఇట్లున్నది. చందా తహ్రీకె జదీద్ చెల్లించుటకు నా వద్ద నగదు లేదని నేను రాత్రంత నిద్ర పోలేదు. అల్లాహ్ తాలా నన్ను పరీక్షించదలచెను కావచ్చును. ఆ తరువాత ఎంతో కొంత నగదు తహ్రీకె జదీద్ శాఖలో చెల్లించిరి. ఇప్పుడింతే నా వద్ద యున్నదనిరి. బహుశా అది కూడ వారు అప్పు చేసి తీసుకొచ్చిరి కావచ్చు. దానిని తన ఆకలిని తీర్చుటకు వినియోగించక చందా ఇచ్చిరి. నగదు వసూలు చేయుటకు వచ్చిన వ్యక్తి ఇట్లనెను. ఆ తరువాత నేను సహాయముగా కొంత నగదు వారికి అందించినాను. మీ ఈ పరిస్థితి చూసి సహాయము చేయుచున్నానని అంటిని. సహాయముగా వారికిచ్చిన నగదులో నుండి ఇంకా నా చందా ఆమ్ బాఖీ యున్నదని 10 వేల సీఫా ఫ్రాంక్ రూ॥ అప్పుడే చెల్లించిరి. ఈ నగదు నుండి నా చందా తీసుకోగలరు. శరీరముపై వస్త్రము లేకున్నను విధేయతలో ముందున్నారని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం చెప్పిన విధముగా ఇది విధేయత, విశ్వసనీయతకు ప్రతీక.

ఖాదియాన్ నుండి నాయిబ్ వకీలుల్ మాల్ ఇట్లు వ్రాసిరి. అహ్మదియ్యా జమాఅత్ కొడియత్తూర్ (లేదా దానిని ఎలా పలుకుదురో) లో ఖుత్బా జుమాలో తహ్రీకె జదీద్ ప్రాముఖ్యత తెలుపనైనది. హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ (రజి) పిలుపును శిరసావహించిన విధేయుల కొన్ని త్యాగములు ప్రస్తావించబడెను. అందుకు అక్కడి జమాఅత్ సదర్ లజ్నా జుమా తరువాత ఇంటికి వెళ్లి తమ విలువైన ఒక గాజును తీసి తహ్రీకె జదీద్‌లో అందించిరి. అల్లాహ్ తాలా కృపానుసారము జమాఅత్ స్త్రీలలో కూడ ధార్మిక అవసరాల కొరకు తమ ఆభరణము చెల్లించు అనేక సంఘటనలు ప్రతి చోట కనిపించుచున్నవి. ప్రపంచములోని విభిన్న ప్రాంతములలో నివసించుచున్న ఈ అహ్మదీ స్త్రీల ఈ స్ఫూర్తి ఒకే విధముగా యున్నది. ధర్మము కొరకు తమ ఇష్టమైన ఆభరణమును త్యాగము చేయుట నేడు కేవలము అహ్మదీ స్త్రీల ప్రత్యేకతే.

జర్మనీ తహ్రీకె జదీద్ జాతీయ కార్యదర్శి ఇట్లు వ్రాసిరి. ఇక్కడి ఒక జమాఅత్ హనావ్‌లో తహ్రీకె జదీద్ పేరున ఒక సదస్సు నిర్వహించబడెను. సదస్సు ముగియగానే ఒక మిత్రులు తన భార్య ఆభరణము తీసుకొని తహ్రీకె జదాద్ కార్యాలయానికి వచ్చిరి. వారిట్లు తెలిపిరి. సదస్సు ముగిసిన తరువాత మేము ఇంటికి వెళ్లుచుంటిమి. నేను నా వాగ్దానము వ్రాయించినాను. నీవు కూడ ఏమైనా వాగ్దానము వ్రాయించినావా ? అని నా భార్యతో అడిగినాను. ఆమె ఇట్లనెను. నేను పవిత్ర ఖుర్ఆన్ బోధన لَنْ تَنَالُوا الْبِرَّ حَتّٰى تُنْفِقُوْا مِمَّا تُحِبُّوْنَ ప్రకారము త్యాగము చేసినాను. ఈ విధముగా వారి భార్య తన వివాహ సమయపు ఆభరణమును తహ్రీకె జదీద్‌లో చెల్లించిరి.

లాహోర్ అమీర్ గారిట్లు వ్రాసిరి. ఒక స్త్రీ తహ్రీకె జదీద్ చందా చాలా ఎక్కువే యుండెను. ధనికురాలై మంచి స్థోమత కలవారు. టార్గెట్ పూర్తి చేయుటకు మరి కొంత చెల్లించగలరని మనవి చేయగా వెంటనే గదిలోకి పోయి ఆభరణముల పెట్టె తీసుకొచ్చి వీటన్నిని అల్లాహ్ తాలా మార్గములోనే ఇవ్వవలసియున్నదని అనిరి. కనుక అందులోని విలువైన గాజులు తీసి తహ్రీకె జదీద్‌లో చెల్లించిరి. గమనించగలరు!

ఒక స్త్రీ భారత దేశ దక్షిణములో యున్నారు. విభిన్న పక్షములు, విభిన్న ప్రజలు, విభిన్న జాతులు వేరు వేరు భాషలు. ఒకరు పాకిస్తాన్‌లోని పంజాబ్‌లో, మూడవ స్త్రీ జర్మనీలో యుంటున్నారు. కాని త్యాగ స్ఫూర్తి, ఆలోచన ఒక్కటే. ఇదొక సంస్థ. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తమ జమాఅత్‌లో నెలకొల్పిన త్యాగ ప్రామాణికములివి. అహ్మదీయులపై అల్లాహ్ తాలా కురిపించుచున్న శుభములివి.

ఆఫ్రికా దేశములోని ఒక విధేయుని సంఘటన అక్కడి ముబల్లిఘ్ ఇట్లు వ్రాసిరి. మాలీ రీజన్‌లోని సేగో (Segou) లో వారిని నియమించిరి. ఒక రోజు జుమా నమాజ్ చదివిన తరువాత ముఅల్లిమ్ గారు మౌల్వీల పెద్ద కుటుంబమునకు చెందినవారని, వీరు బైఅత్ చేసినారని నాతో ఒక వ్యక్తిని పరచియం చేసిరి. వారిట్లనిరి. నేడు రేడియోలో ఖలీఫతుల్ మసీహ్ ఖుత్బా చందా గురించి విన్నాను. అందుకే నేను చందా ఇచ్చుటకు వచ్చినాను. అప్పుడు నేను దైవ మార్గములో ఖర్చు చేయు శుభములను చెప్పుటకు لَنْ تَنَالُوا الْبِرَّ حَتّٰى تُنْفِقُوْا مِمَّا تُحِبُّوْنَ సూక్తిని చదివి, వినిపించినాను. వారెంతో ఆశ్చర్య పడి ఇట్లనిరి. నేను నేడు రేడియో ఖుత్బా వినాన్నను. అందులో కూడ ఇదే సూక్తిని విన్నాను. అప్పుడు నేను ఐదు వేల సిఫా చందా ఇవ్వాలని నిర్ణయించితిని. కాని తరువాత రెండు వేల సిఫా సరిపోవునని షైతాన్ ప్రకృతోవ పట్టించెను. కానిప్పుడు మీరు అదే సూక్తి వినిపించినందున ఇది అల్లాహ్ తాలా వ్యవస్థ అని నా హృదయములో నమ్మకము కలిగినది. కనుక నేనిప్పుడు ఐదు వేల సిఫా చెల్లింతును. ఈ విధముగా వారు ఐదు వేల సిఫా చందా చెల్లించిరి. అల్లాహ్ తాలా కృపానుసారము క్రొత్త అహ్మదీయులు ధన త్యాగములో చాలా ముందుకు వచ్చుచున్నారు.

త్యాగము చేయువారికి అల్లాహ్ తాలా ఎలా శుభము కలిగించును, త్యాగములకు ఎలా ఫలములు వచ్చును. వాటి ఫలితముగా వారి విశ్వాసము, విధేయతలో మరింత ప్రగతి ఏర్పడునో కొన్ని ఉదాహరణలు ప్రవేశపెట్టెదను.

కోంగో నుండి ఇబ్రాహీమ్ గారిట్లు వ్రాయుచున్నారు. నేనొక వ్యవసాయదారున్ని. వ్యవసాయము చేయుదును. గతములో నేను ధన త్యాగము తక్కువ చేసేవాడిని. కాని నేను చందా ఇవ్వడం మొదలు పెట్టినప్పటి నుండి నా పంట అధికంగా పండుచున్నది. చందా ప్రాముఖ్యత నాకు స్పష్టముగా తెలిసినది. ఇప్పుడు నేను క్రమం తప్పకుండా చందా ఇవ్వడం మొదలు పెట్టినాను. దీని వలన ఇప్పుడు జీవితము మారిపోయినది.

కాంగో నుండి మరో మహిళ మర్యమ్ గారిట్లు వ్రాసిరి. నేను వ్యవసాయము చేయుచున్నాను. పంట కోసిన ప్రతి సారి చందా ఇవ్వడం

మొదలు పెట్టినాను. చందా చెల్లించిన తరువాత నా ఆదాయము రెట్టింపైనదని నా అనుభవము. కాంగో నుండియే మన ముబల్లిఘ్ ఇట్లు వ్రాసిరి. ఒక అహ్మదీ మిత్రులున్నారు. చందా గురించి వారికి చెప్పబడెను. వారు తమ తహ్రీకె జదీద్ వాగ్దానము 20 వేల ఫ్రాంక్ రూ॥ వ్రాయించిరి. ఆ రోజులలో వారు నిరుద్యోగిగా యుండిరి. వాగ్దానము వ్రాయించిన ఒక వారము తరువాతనే వారికి ఉద్యోగము లభించినది. నేడు వారు తమ విభాగములో మేనెజర్‌గా పనిచేయుచున్నారు. క్రమం తప్పకుండా చందా చెల్లించుచున్నారు. ఇదంతా చందా శుభమని అంటున్నారు.

నాయిబ్ వకీలుల్ మాల్ ఖాదియాన్ ఇట్లు వ్రాసిరి. కేరళలో ఒక జమాఅత్ పత్తపిరియమ్‌నకు చెందిన ఒక మిత్రులు ఫోన్‌లో ఇట్లు తెలిపిరి. వారు తహ్రీకె జదీద్ క్రొత్త సం॥ను ప్రకటించినారని నా గురించి వారు తెలిపిరి. గత సం॥ ఖుత్బాలో బీదత్వమును లెక్క చేయకుండా చందా తహ్రీకె జదీద్‌లో అహమహమికతో పాల్గొన్న ఆఫ్రికా విధేయుల సంఘటనలను ప్రస్తావించియుంటిని. ఆ మిత్రులు ఇంకా ఇట్లు తెలిపిరి. మనము కొంతమైనా స్థోమత కలిగియున్నాము. నా చందా తహ్రీకె జదీద్ 2 లక్షల రూ॥ చాలా తక్కువ. దీనిని పెంచి 5 లక్షలు చేయగలరు. ఇది చెప్పిన తరువాత వారు రోధించడం మొదలు పెట్టిరి. వాగ్దానము పూర్తి చేయుటకు నాకు కూడ ఉత్తరము వ్రాసిరి. కొంత కాలము తరువాత తమ చందా మొత్తం చెల్లించి ఇట్లనిరి. తహ్రీకె జదీద్‌లో చందా పెంచడంతోనే అల్లాహ్ తాలా నా వ్యాపారములో ఎంతో శుభము కలిగించెను. ఇప్పుడు నా వద్ద ఎంత పని వున్నదనగా పర్యవేక్షించుట కష్టమగుచున్నది. కర్ణాటకలో తహ్రీకె జదీద్ ఇన్స్‌పెక్టర్ ఇబ్రాహీమ్ గారున్నారు. వారిట్లు వ్రాసిరి. జమాఅత్ గుల్బర్గలోని ఒక యువకుడు హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహు తాలా అన్హు పిలుపుపై శిరసావహించి తమ ఒక నెల ఆదాయము 73200/- రూ॥ చందా తహ్రీకె జదీద్‌లో వ్రాయించిరి. కాని చెల్లించే సమయమున ఎంతో పెంచి ఒక లక్ష 11 వందల రూ॥లను చెల్లించిరి. దీని ఫలితముగా అల్లాహ్ తాలా వారికి ఒక మహిమ చూపెను. ఒక వ్యక్తి వారికి పెద్ద నగదు చెల్లించవలసి యుండెను. వారు అనేక సార్లు అడిగి అడిగి అలసిపోయిరి. కనుక ఈ నగదు అందే విషయములో వారు పూర్తిగా నిరాశ చెందిరి. కాని ఒక రోజు ఆ వ్యక్తి అనుకోకుండా వచ్చి, క్షమాపణ కోరుతు ఆ నగదు మొత్తం చెల్లించెను.

ధన త్యాగముతో అల్లాహ్ తాలా ఏ విధముగా విశ్వాసమును దృఢపరచునో ప్రపంచములోని వివిధ ప్రాంతములలో దీని అనేక దృశ్యములు కనిపించును. ఉజ్బెకిస్తాన్ నుండి ఒక క్రొత్త అహ్మదీ మిత్రులు వాహిద్ వూచ్ గారున్నారు. వారిట్లు వ్రాసిరి. నేను మాస్కోలో చాలా కాలము నుండి యుంటున్నాను. ఒక అంచనా ప్రకారము ఒక సం॥లో ఎంత ఆదాయము వచ్చునో నాకు తెలిసోవును. కాని నేను బైఅత్ చేసి, చందా చెల్లించడం మొదలు పెట్టినప్పటి నుండి ఈ సం॥ నా ఆదాయములో ఆశ్చర్యకర పెరుగుదల అయినది. గత పదమూడు సం॥ల కంటే అధిక ఆదాయము ఈ సం॥లో అయినది. ఇది అల్లాహ్ తాలా మార్గములో ఖర్చు చేయు శుభమనే నమ్మకము నాకు కలిగినది.

బోర్కినాఫాసు కాయా రీజన్ ముబల్లిఘ్ ఇట్లు వ్రాసిరి. ఒక గ్రామము (Tapgo) తాప్‌గోకీ జమాఅత్ ఒక సభ్యులు ఒక రోజు అక్కడి ముఅల్లిమ్ గారి వద్దకు వచ్చి ఇట్లనిరి. నేను హజ్ చేయాలని ఆశించుచున్నాను. కాని నా వద్ద వసతులు లేవు. మీరు చందాలు క్రమం తప్పకుండా చెల్లించినచో అల్లాహ్ తాలా స్వయముగా మీ ఆర్థిక పరిస్థితిని చక్కదిద్దును. తద్వారా హజ్ చేయు వసతులు కూడ కలిగించునని ముఅల్లిమ్ గారనిరి. ఆ తరువాత వారు చందా క్రమం తప్పకుండా చెల్లిండం మొదలు పెట్టిరి. కొంత కాలము తరువాత వారు వచ్చి అల్లాహ్ తాలా నా కోరికను పూర్తి చేసినాడు, హజ్ చేయు వసతులు కల్పించినాడని చెప్పిరి. ఇదంతా చందా శుభములని వారు వ్యక్తపరచిరి. ఇప్పుడు వారు హజ్ చేసి కూడ వచ్చినారు. తమ చందాను క్రమం తప్పకుండా చెల్లించుచున్నారు.

బోర్కినాఫాసులోని ఒక జమాఅత్ సదర్ ఇట్లు వ్రాసిరి. ఒక వ్యక్తి కుటుంబములో చాలా ఆర్థిక ఇబ్బంది యుండెను. ఒక ప్రాజెక్ట్ ప్రారంభించదలచిరి. కాని నదగు తక్కువ పడడంతో పనిని పూర్తి చేయలేకపోయిరి. ఆ రోజులలోనే బోర్కినాఫాసు వార్షిక సభకు వెళ్లే అవకాశము వచ్చెను. అక్కడ ధన త్యాగము గురించి వినిన తరువాత ఇంటికి చేరుకొని తప్పక చందా చెల్లింతును, బకాయా కూడ చెల్లింతునని సంకల్పించితిని. తిరిగి వచ్చిన తరువాత అన్నిటికంటే ముందు బకాయా చందా చెల్లించి, భవిష్యత్తులో కూడ నిర్ణీత సమయంలో చందా చెల్లింతునని వాగ్దానము చేసితిని. దీని తరువాత ఒక నెల గడవక ముందే కుటుంబ కష్టములన్ని పరిష్కారమవడం మొదలైనవి. అల్లాహ్ తాలా కృపానుసారము ప్రాజెక్ట్ కూడ పూర్తి అయినది. చందా చెల్లించడం వల్లనే ఈ శుభమంతయు కలిగినది.

కెనడా అమీర్ గారిట్లు వ్రాసిరి. ఒక మిత్రునికి కొన్ని ఆర్థిక సమస్యలలో రెండు, రెండున్నర కోట్ల నష్టము కలిగినది. మీరు మీ అనివార్య చందాలు క్రమం తప్పకుండా చెల్లించగలరు, తద్వారా మీ ధనములో శుభము కలుగునని వారికి సూచించనైనది. చందా ఆమ్ మొ॥ వంటివి కూడ చెల్లించుట తప్పనిసరి అని గుర్తుంచుకొనుము. ఆ తరువాత వారు చందా ఆమ్ క్రమం తప్పకుండా చెల్లించడం మొదలు పెట్టిరి. ఇంకను వారిట్లు తెలిపిరి. తహ్రీకె జదీద్ చందా ఆరంభ నెలలోనే చెల్లించాలని కొంత కాలము క్రితం నేను హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహు తాలా అన్హు ఆదేశమును చదివినాను. ఈ ఆదేశమును పాటించుచు నేను సం॥ ఆరంభములోనే చెల్లించినాను. గత మూడు సం॥ల నుండి సం॥ మొదలు కాగానే చెల్లించుచున్నాను. దీని ఫలితముగా అల్లాహ్ తాలా నన్ను ఎట్లు కరుణించెననగా నా ఋణము మొత్తం తీరిపోవడమే కాక ఆర్థిక విస్తారము కూడ కలిగినది. అల్లాహ్ తాలా మార్గములో వినియోగించడంతో నిస్సందేహముగా అల్లాహ్ తాలా తప్పక అనుగ్రహించును.

కెనడా అమీర్ గారే ఇట్లు వ్రాసిరి. ఒక మిత్రులు తమ వ్యాపారము ప్రారంభించి, ఒక వెయ్యి డాలర్ల చందా తహ్రీకె జదీద్‌లో వ్రాయించిరి. వచ్చే సం॥ తమ వాగ్దానమును పెంచి కనీసం 5 వేల డాలర్లు వ్రాయించాలని సూచించనైనది. దుఆ కొరకు నాకు ఉత్తరములు వ్రాయుచుండవలెనె, తద్వారా అల్లాహ్ తాలా వాగ్దానమును పూర్తి చేయుటకు అనుగ్రహించునని చెప్పబడెను. సం॥ చివరలో ఆర్థిక కార్యదర్శి చందా వసూలు కొరకు వారి వద్దకు పోయినప్పుడు ఇట్లనిరి. అల్లాహ్ తాలా నా వ్యాపారములో ఎంతో శుభము కలిగించెను. నేను ఈ సం॥మే ఐదు వేల డాలర్ల చందా చెల్లింతును. వచ్చే సం॥ ఇంకా ఎక్కువ పెంచుటకు మరింత కృషి చేయుదును.

అమెరికా అమీర్ గారిట్లు వ్రాసిరి.

ఒక జమాఅత్ సైటల్ (Seattle) మిత్రులు ఇట్లు వ్రాసిరి. పాకిస్తాన్‌లో క్రీ.శ.1974 సం॥ లో మరియు క్రీ.శ.1984 సం॥లో కూడ మా వ్యాపారములు దహనం చేయబడినవి. కాని మా వ్యాపారమునకు నష్టము కలిగించిన ప్రతి సారి అల్లాహ్ తాలా తన ప్రత్యేక అనుగ్రహముతో మా ధనములో అనేక రెట్లు అధికముగా శుభము కలిగించెను. కనుక వారు ఈ సం॥ ఒక లక్ష దాలర్ల వాగ్దానము వ్రాయిచి ఇట్లనిరి. అల్లాహ్ తాలా అనుగ్రహముతో ఇప్పుడు ఊహించని రీతిలో విస్తృతమైన వ్యాపారము చేయుచున్నాము. ఇదే విధముగా ఒక సభ్యులు షికాగో నుండి ఒక చెక్ తీసుకొని వచ్చిరి. దానిపై 48415/- రూ॥ అని వ్రాసి యుండెను. ఈ ప్రత్యేక నగదు ఎందుకని ఆ సభ్యున్ని ప్రశ్నించగా వారిట్లు సమాధానమిచ్చిరి. నా బ్యాంకు ఖాతాలో యున్న నగదు మొత్తమును వ్రాసి అందించుచున్నాను. ప్రపంచములోని ఈ అభివృద్ధి చెందిన దేశములలో నివసించుచు కూడ ధర్మము కొరకు త్యాగము చేయువారు, సర్వము సమర్పించేవారు కూడ యున్నారు.

క్రొత్తగా చేరువారు కూడ విశ్వసనీయత, విధేయతలో దూసుకోవుచున్నారు. అరబ్ దేశములోని ఒక మిత్రులు నవంబర్ 2011 సం॥లో బైఅత్ చేసిరి. గత సం॥ వారి భార్య కూడ బైఅత్ చేసిరి. ఆర్థిక కార్యదర్శితో వారి గురించి తెలుసుకున్నప్పుడు వారిట్లు తెలిపిరి. అహ్మదియ్యా జమాఅతే అందరి కంటే గొప్ప రీతిలో దైవ మార్గములో ఖర్చు చేయుచున్నదని, కనుక వీరి ద్వారా దైవ మార్గములో ఖర్చు చేయాలని ఆ దంపతులు పరస్పరము సంభాసించుకునేవారు. వారి భార్య గతములో అహ్మదియ్యత్‌లో లేకుండిరి. ఇప్పుడు వారు కూడ అల్లాహ్ కృపానుసారము బైఅత్ చేసి జమాఅత్‌లో ప్రవేశించిరి. ఈ సం॥ ఇద్దరు భార్యభర్తలు సుమారు 14 వేల పౌండ్ల రూ॥ తహ్రీకె జదీద్‌లో చెల్లించిరి. ప్రాంతీయ జమాఅత్‌లలో ఒక కుటుంబము తరపున చెల్లించిన అత్యధిక నగదు ఇది. లండన్ రీజన్ అమీర్ గారిట్లు వ్రాసిరి. విస్టర్ పార్క్ జమాఅత్‌నకు తహ్రీకె జదీద్ టార్గెట్‌ను పూర్తి చేయాలని కోరనైనది. చందా గురించి చెప్పబడగా అక్కడి ఒక కుటుంబము సెలవులకు వెళ్లేందుకు ప్రోగు చేసిన నగదును వారు తహ్రీకె జదీద్‌లో చెల్లించి, ఎక్కడికో వెళ్లే బదులు సెలవులను ఇంట్లోనే వుండి గడపాలని నిర్ణయించిరి. ధన త్యాగము గురించి పురుషుల, స్త్రీల, బాలల అనన్య సంఘటనలు తెలియుచున్నవి. ఈ కాలములో నేను చెప్పినట్లు నేడు ప్రాపంచిక ప్రాముఖ్యతలు ప్రాపంచిక అనుభూతులు, సౌకర్యముల వైపు గలవు. కాని అహ్మదీయులు అల్లాహ్ తాలా ప్రీతి కొరకు త్యాగములు చేయుదురు.

యుగాండాలోని ఇగాంగా రీజన్ నుండి ఒక ముబల్లిఘ్ ఇట్లు వ్రాసిరి. మేము జమాఅత్ బోసోలో ఒక సభ్యునికి చందా తహ్రీకె జదీద్ వాగ్దానము పూర్తి చేయాలని సూచించితిమి. ఆ నిస్సహాయుని వద్ద ఏమి లేక వెంటనే తమ వాగ్దానమునకు సమానమైన ఇంట్లో వున్న ఒక కోడి పుంజును అందించి, ఇట్లనిరి. ఇప్పుడు నా వద్ద మరే నగదు లేదు. పిల్లల పాఠశాల రుసుము కూడ చెల్లించవలసి యున్నది. కాని దానిని నేను తరువాత చెల్లింతును. ముందుగా మీరు నాది, నా కుటుంబ చందా తీసుకొనుము. అమెరికా తహ్రీకె జదీద్ జాతీయ కార్యదర్శి ఇట్లు వ్రాసిరి. 11 సం॥ల ఒక బాలుడు వీడియో

గేమ్ కొనుగోలు చేయుటకు నగదు ప్రోగు చేయుచుండెను. ఈ వయసులో పిల్లలు సాధారణంగా వీడియో గేమ్‌నకు ఎంతో ఉత్సాహము చూపుదరు. వీడియో గోమ్‌లు తప్ప మరేమి వీరికి కనపడవు. కాని ఈ చిరంజీవికి తహ్‌రీకె జదీద్ చందా గురించి తెలుపగా వీడియో గేమ్ కొనుగోలు చేయుటకు ప్రోగు చేసిన వంద డాలర్లు చందాలో చెల్లించెను. ఈ బాలుడు ధర్మమునకు ప్రపంచముపై ప్రాధాన్యత ఇత్తునను వాగ్దానమును పూర్తి చూసి చూపెను. ఇంకా ఎందరో బాలలు తమ స్వంత ఖర్చుల కొరకు ప్రోగు చేసిన నగదును తహ్‌రీకె జదీద్ చందాలో చెల్లించిరి. అమెరికా వంటి దేశములలో నివసించుచున్న పిల్లల ఈ ఆలోచన నిశ్చయముగా ప్రశంసించదగ్గది. వారి తల్లిదండ్రులు ఇందుకు అల్లాహ్ తాలాకు కృతజ్ఞతలు తెలుపవలెను. కృతజ్ఞత పద్ధతి ఏమనగా తమ ప్రార్థనల, త్యాగముల ప్రామానికమును పెంచుకోవలెను.

యుగాండా నుండి ఇగాంగా రీజన్ నుండి ముబల్లిఘ్ ఇట్లు వ్రాసిరి. మా రీజన్‌లోని ఒక జమాఅత్ నాచీరెకు చెందిన ఒక బాలుడు నమాజ్ నేర్చుకొనెను. ఇప్పుడతడు తన జమాఅత్‌లో నమాజ్ చదివించడంతో పాటు జుమా నమాజ్ కూడ చదివించుచున్నాడు. అమీర్ గారు అతన్ని ప్రోత్సహించుటకు కొంత బహుకరించిరి. అతను ఆ పైసలను తహ్‌రీకె జదీద్‌లో చెల్లించెను. కొంత కాలము తరువాత ఈ బాలుడు ఒక అంత్యక్రియ ప్రార్థనలో పాల్గొనుటకు వెళ్లగా నమాజ్ సమయమయ్యెను. ఈ బాలుడు ఎంతో మధుర స్వరంతో అజాన్ ఇచ్చెను. ఇందుకు అక్కడ ఒక వ్యక్తి ఆనందపడి అతనికి బహుమానము ఇచ్చెను. అతను దానిని కూడ తహ్‌రీకె జదీద్‌లో చెల్లించెను. ఈ బాలున్ని చూచి ఈ జమాఅత్ ఇతర బాలలలో కూడ చందా చెల్లించు ఉత్సాహము కలిగినది. మేము తవ్వకం పనులు చేసి చందా చెల్లిస్తామని కొందరు బాలలు అనిరి. నిరుపేదలైయుండిరి, చిన్న గ్రామము. నిరుపేద ప్రజలు. ఈ సం॥ ఈ జమాఅత్ ఆరుగురు బాలలు తమ వాగ్దానమును మించి తమ చందా చెల్లించిరి.

ప్రపంచములోని ప్రతి కోణములో అల్లాహ్ తాలా త్యాగ స్ఫూర్తిని అర్థము చేసుకొను ఇటువంటి విధేయులను హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాంనకు అందించుచున్నాడు. అల్లాహ్ తాలా ఈ స్ఫూర్తిని రోజు రోజుకు పెంచుగాక! అందరు ధర్మబద్ధతలో ప్రగతి చెందువారుగాక! ఇప్పుడు నేను తహ్‌రీకె జదీద్ నూతన సం॥ను ప్రకటించుచు గత సం॥ నివేదికను సంక్షిప్తముగా ప్రస్తావింతును. అల్లాహ్ తాలా కృపానుసారము 31 అక్టోబర్ తేదీన తహ్‌రీకె జదీద్ 81వ సం॥ ముగిసి 82వ సం॥ ప్రారంభమైనది. ఇప్పటి వరకు అందిన నివేదికల ప్రకారము తహ్‌రీకె జదీద్ ధన త్యాగములో 92 లక్షల 17 వేల 8 వందల పౌండ్లు వసూలైనవి. ఈ వసూలు గత సం॥ కంటే 7 లక్షల 47 వేలు అధికం. పాకిస్తాన్‌లో క్లిష్ట పరిస్థితులు కొనసాగుచున్నను అల్లాహ్ తాలా కృపానుసారము వారు తమ త్యాగ ప్రామాణికమును నిలుపుకున్నారు. వారి స్థానము ప్రథమ స్థానమే.

అనంతరం బయటి దేశములలో మొదటి స్థానంలో జర్మనీ గలదు. అల్లాహ్ తాలా కృపానుసారము జర్మనీ కూడ త్యాగ స్ఫూర్తి చాలా అధికముగా యున్నది. అక్కడ మస్జిద్ నిర్మాణముల కొరకు త్యాగములు చేయుచున్నారు. అహమహమికతో త్యాగములు సమర్పించుచున్నారు. వారు ప్రయత్నించు చున్నారు. మేము అన్ని రకాల త్యాగములు చేయుటకు సిద్ధముగా యున్నాము, మా మస్జిద్ త్వరగా నిర్మాణమగుటకు దుఆ చేయగలరని ఉత్తరము వ్రాయుదురు. కాని ఇతర త్యాగములలో కూడ పూర్తిగా పాల్గొనుచున్నారు. అల్లాహ్ తాలా వారందరికి ప్రతిఫలము నొసంగుగాక!

రెండవ స్థానములో ఇంగ్లాండ్, మూడవ స్థానంలో అమెరికా, నాలుగవ స్థానంలో కెనడా, ఐదవ స్థానంలో ఆస్ట్రేలియా, ఆరవ స్థానంలో భారత దేశము. ఏడవ స్థానంలో మిడిల్ ఈస్ట్‌లోని ఒక జమాఅత్, ఎనిమిదవ స్థానంలో ఇండోనేషియా, తొమ్మిదవ స్థానంలో మిడిల్ ఈస్ట్‌లోని మరో జమాఅత్, పదవ స్థానంలో ఘానా. ఘానా చాలా వెనుక నుండి చాలా ముందుకు వచ్చినది. పదవ స్థానంలో యుండే స్విట్జర్‌ల్యాండ్ 11వ స్థానంనకు పడిపోయెను. ఘానా జమాఅత్ సభ్యులు ఈ సం॥ స్థానిక కరెన్సీ ప్రకారము అందరి కంటే ఎక్కువ వసూలు చేసినారు లేదా చెల్లించినారు. వారు 60వ శాతం పెంచినారు. వసూలు పరంగా ఆస్ట్రేలియా రెండవ స్థానంలో యున్నారు. అనంతరం అరబ్ దేశముల ప్రజలు. ఆ తరువాత కెనడా ఇంకా ఇతరులున్నారు. ఇతర జమాఅత్‌లున్నవి. తల ఒక్కరి చొప్పున చెల్లించు ప్రకారము అధికంగా చెలిల్లంచువారిలో రెండు అరబ్ దేశములు యున్నవి. అవు కాక స్విట్జర్‌ల్యాండ్ మొదటి స్థానంలో యున్నది. గతములో ఇది మొదటి స్థానంలో యుండెడిది. కానిప్పుడు అరబ్ దేశములలో త్యాగ స్ఫూర్తి పెరుగుచుపోవచున్నది. తల ఒక్కరి చొప్పున చెల్లింపులో అమెరికా 4వ స్థానంలో యున్నది. ఆస్ట్రేలియా 5వ, ఇంగ్లాండ్ 6వ స్థానంలో, జర్మనీ 8వ స్థానంలో, నార్వేలో కూడ అభివృద్ధి జరుగరుచున్నది. అది 9వ స్థానంలో నిలిచినది. చిన్న జమాఅత్‌లలో సింగాపూర్, ఫిన్ ల్యాండ్, జాపాన్, మిడిల్ ఈస్ట్ నాలుగు జమాఅత్‌లు ప్రస్తావించదగివగనవి.

ఆఫ్రీకా దేశములలో మొత్తంగా వసూలుపరంగా ఘానా, నైజేరియా, మారిషస్, బోర్కినాఫాసు, తన్జానియా, గేంబియా, బేనిన్ యున్నవి. పాల్గొనువారి సంఖ్యను పెంచాలను విషయము గురించి నేను సదా అధిక దృష్టి సారించుచుంటాను. నామమాత్రముగ ఎవరైనా కొంచెం ఇచ్చినా ఫరవా లేదు. ఇంకా జమాఅత్‌వారీగా టార్గెట్ ఇవ్వనైనది. ఈ సం॥ అల్లాహ్ తాలా కృపానుసారము తహ్‌రీకె జదీద్‌లో పాల్గొనువారి సంఖ్య 13 లక్షల 11 వేలు అయినది. ఈ సం॥ ఒక లక్ష మంది క్రొత్త వారు చేరినారు. ఆస్ట్రేలియా ఇందులో చాలా ప్రగతి చెందినారు. చేరుటకు ప్రయత్నించిరి. సుమారు 94 శాతం ప్రజలను చేర్చినారు. భారత దేశములో కూడ ఈ విషయములో చాలా పని చేసెను. వీరి నివేదిక రానట్టున్నది. బహుశా వారు వీరికి సమానంగా యున్నారు కావచ్చు. నివేదిక పంపినచో పంపగలరు. ఇంతేకాక ఆఫ్రీకా దేశములలో చాలా పని జరిగినది. మాలీ కూడ ఈ సం॥ చాలా పని చేసినది. బోర్కినాఫాసు, కాంగో బ్రాజావీల్, గనీకనాకరి, కేమ్రూన్, సెనిగాల్, దక్షిణ ఆఫ్రీకా, గతము కంటే చేర్చుటకు ప్రయత్నించినారు. ప్రథమ కార్యాలయములోని 5927 ఖాతాలు గలవు. వీరిలో 85 మంది అల్లాహ్ తాలా కృపానుసారము ఇంకా జీవించియున్నారు. తమ చందా సవ్యముగా చెల్లించుచున్నారు. మిగతా 5842 మంది కీర్తి శేశవుల కాతాలను వారి వారసులు కొనసాగించుచున్నారు.

పాకిస్తాన్‌లో త్యాగము చేసిన మూడ పెద్ద జమాఅత్‌లు. మొదటి స్థానంలో లాహోర్, రెండవ స్థానంలో రబ్వా, మూడవ స్థానంలో కరాచీ. వసూలుపరంగా త్యాగము చేయువారు ఇస్లామాబాద్, ముల్తాన్, కోయిటా, పిషావర్, హైద్రాబాద్, మీర్‌పూర్ ఖాస్, డేరా ఘాజీఖాన్, బహావల్‌పూర్, బహావ్లంగర్, జంగ్ యున్నవి. త్యాగము చేసిన పది పెద్ద జిల్లాలు. 1.సియాల్కోట్, 2.ఫైసల్ఆబాద్, 3.సర్‌గోధా, 4.ఉమర్‌కోట్, 5.గుజ్రాన్‌వాలా, గుజ్రాత్, 6.టోబాటేక్ సింగ్, 7.మీర్‌పూర్ ఆజాద్ కశ్మీర్, 8.ఓకాఢ, 9.నన్కానా, 10.సాంగఢ్. గత సం॥ కంటే ఈ సం॥ ఎక్కువ త్యాగము చేసిన జమాఅత్‌లు. ఇవి చిన్న జమాఅత్‌లు. హైద్రాబాద్ సాబున్ దస్తీ, చిన్న ఘటాలియాఁ, షెహ్‌దాద్‌పూర్, ఫచ్చిమ ఖోఖర్, కనరీ, చెక్‌నౌ పిన్యార్, సాహీవాల్, బషీరాబాద్ స్టేట్, ఇనాయత్‌పూర్ భటియాఁ,

జర్మనీ పది జమాఅత్‌లు. నోయిడ్, రోడ్‌మార్క్, ఫ్లోరిజమ్‌హాయి, కోలోన్, నీదా, మహ్దీఆబాద్, నోయిజన్ బర్గ్, ఫ్రేడ్‌బర్గ్, దరాయె ఆయిష్, కోబిల్జ్. పది లోకల్ జమాఅత్‌లు. హేంబర్గ్, ఫ్రెంక్‌ఫోర్ట్, గ్రోస్ గ్రావ్, డామ్‌షెటెడ్, వీజ్‌బాదన్, మన్‌హాయిమ్, మోయిర్ ఫీల్డన్, వాల్డోరఫ్, డేట్సన్‌బాఖ్, రెడ్ షిటెడ్, ఆఫన్‌బాఖ్.

అమెరికా జమాఅత్‌లు. సిలికోన్ వ్యాలి, డేట్రాయిట్, లాస్‌ఏంజలీస్ ఈస్ట్, సియాటిల్, సెంట్రల్ వర్జీనియా, యార్క్ హేరస్‌బర్గ్. ఇంగ్లాండ్ మొదటి ఐదు రీజన్లు. 1.లండన్ రీజన్ ఏ, 2.వూల్డన్ బి, 3.నార్త్ ఈస్ట్, 4.సౌత్ 5.ఈస్ట్, తల ఒక్కరి చొప్పున చెల్లింపు. ఇంగ్లాండ్ రీజన్‌లో 1.ఇస్లామాబాద్, 2.మిడ్‌ల్యాండ్స్, 3.సౌత్ వెస్ట్, 4.నార్త్ ఈస్ట్, 5.స్కాట్ ల్యాండ్.

వసూలుపరంగా ఇంగ్లాండ్ మొదటి పది పెద్ద జమాఅత్‌లు. 1.మస్జిద్ ఫజల్, 2.రెన్జ్‌పార్క్, 3.వూస్టర్‌పార్క్, 4.న్యూ మాల్డన్, 5.జలింఘమ్, 6.మర్మింగమ్ సౌత్, 7.థారంటేన్ హేథ్, 8.వింబుల్డన్ పార్క్, 9.బ్రెడ్ ఫోర్డ్, 10.గ్లాస్కో. చిన్న జమాఅత్‌లలో 1.పేలెమింగ్టన్ స్పా. 2.వూలూర్ హేంప్టన్, 3.స్పేన్ వ్యాలి, 4.కౌంట్రీ, 5. న్యూకాసిల్.

చెల్లింపుపరంగా గల చిన్న జమాఅత్‌లు. డేవిడ్ ఏండ్ కాన్వాల్, నెమింగ్టన్ స్పా. స్పేన్ వ్యాలి, స్వాన్ జీ, వూలూర్ హేంప్టన్. వసూలు పరంగా ప్రస్తావించదదగ్గ ఐదు జమాఅత్‌లు. ఏడ్‌మింటన్, దర్హమ్, సిస్కాటౌన్ సౌత్, మిల్టన్ చార్జ్ టౌన్, ఆటోవో వెస్ట్. ఆస్ట్రేలియా.

మొదటి పది జమాఅత్‌లు. కాసిల్ హిల్, మెల్బోర్న్ సౌత్, మర్జబీన్ సౌత్, ఏ.సి.టి.కేంబ్ర, ఎడిలీడ్ సౌత్, పలంప్టన్, బ్లాక్ టౌన్, మౌంట్ డ్రేవ్ఇట్, మార్జ్‌డన్ పార్క్ పొందినవి.

ఇండియా మొదటి పది జమాఅత్‌లు. కరులాయి (కేరళ), హైద్రాబాద్ (తెలంగాణ), కాలికట్ (కేరళ), ఖాదియాన్ (పంజాబ్), పత్తపిరియమ్ (కేరళ), క్నూర్ టౌన్ (కేరళ), పైంగాడి (కేరళ), కలకత్తా (పశ్చిమ బంగాల్), బెంగలూరు (కర్ణాటక), సూలూర్ (తమళనాడు).

త్యాగములో మొదటి పది స్థానములు కైవసం చేసుకున్న రాష్ట్రములు. కేరళ, తమిళనాడు, కర్ణాటక, ఆధ్ర ప్రదేశ్, జమ్మూ కశ్మీర్, ఒడిశా, పంజాబ్, పశ్చిమ బంగాల్, ఢిల్లీ, మహారాష్ట్ర.

పాల్గొను వీరందరి ధన, ప్రాణములలో అల్లాహ్ తాలా అనంత శుభము కలిగించుగాక! వారిని విధేయత, విశ్వసనీయతతో పెంచుగాక! (ఆమీన్)

**EDITOR**
SYED RASOOL NIYAZ
Mobile. : (+91)9948692101
: (+91)9876332272
e-mail :badartel001@gmail.com
website:www.akhbarbadarqadian.in
:www.alislam.org

Title Code: PUNTEL00001
The Weekly **BADAR** Qadian బదర్ వార పత్రిక ఖాదియాన్
Distt: Gurdaspur (Pb.) INDIA Qadian - 143516
Vol.1. Monday 10 March 2016 Issue No.1

**MANAGER**
NAWAB AHMAD
Mobile. : (+91) 94170-20616
Tel : (+91)-1872-224757
e-mail :managerbadrqnd@gmail.com
ANNUAL SUBSCRIPTION:Rs.300/-

✡ **అల్లాహ్ తాలా తన వాగ్దానము మేరకు ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం నిజమైన ప్రేమికున్ని పంపి ఇస్లాం ద్వితీయ ప్రచారమును ప్రారంభించెను. 14 వందల సం॥ల తరువాత తాజాగా దైవవాణి అందుచున్న కాలమును పొందిరి. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం బైఅత్‌లో చేరి దైవవాణితో పత్యక్షముగా లబ్ది పొందిరి.**

✡ **ఏ వినాశనము వైపు ప్రపంచము వేగంగా వెళ్లుచున్నదో దాని కొరకు జమాఅత్ సభ్యులు దుఆలపై అధిక శ్రద్ధ వహించవలెను. అంతేగాక గత సం॥లలో కొన్ని జాగ్రత్తలు వహించవలెనని జమాఅత్‌కు సూచించితిని. అటు కూడ దృష్టి సారించుము. ప్రపంచమును వినాశనము వైపు తీసుకెళ్లకూడదని అల్లాహ్ తాలా ప్రభుత్వములకు వివేకము ప్రసాదించుగాక!**

*హజ్రత్ అమీరుల్ మొమినీన్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్ 04.12.2015, తేదీన మస్జిద్ బైతుల్ ఫుతూహ్ - లండన్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా సారాంశము*

తషహ్హుద్, తఅవ్వుజ్, తస్మియ, సూర ఫాతిహా పఠనానంతరం హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ సూరతుల్ ఇట్లు ప్రసంగించిరి.

అల్లాహ్ తాలా తన వాగ్దానము మేరకు ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం నిజమైన ప్రేమికున్ని పంపి ఇస్లాం ద్వితీయ ప్రచారమును ప్రారంభించెను. 14 వందల సం॥ల తరువాత తాజాగా దైవవాణి అందుచున్న కాలమును అనుచరులు పొందిరి. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం బైఅత్‌లో చేరి దైవవాణితో పత్యక్షముగా లబ్ది పొందిరి. ఆ అనుచరులు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం చుట్టు చేరి తమ అదృష్టముపై అల్లాహ్ తాలా ప్రశంస, కృతజ్ఞత చేయుటను మానవుడు భావ దృష్టితో చూచినప్పుడు హృదయ స్థితి విచిత్రమగును. తరువాత వచ్చి ఆరంభికులతో కలిసే వారిలో కూడ నేను కొందరిని పుట్టింతునని అల్లాహ్ తాలా చెప్పినట్లు తాజా తాజా దైవవాణిని ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం నిజమైన దాసుని ద్వారా చూపించి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం బైఅత్‌లో చేరిన వారి విశ్వాసములను దృఢపరచెను. అల్లాహ్ తాలా ఎంత నిజమైన వాగ్దానము చేయువాడు. నేడు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంనకు ఏమేమి తాజా దైవవాణి అందినదని వారు ప్రతి రోజు ఉదయమును ప్రారంభించేవారు. హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ (రజి) ఇట్లనిరి. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం అటు నమాజ్ కొరకు పోయినప్పుడు మేము వెంటనే వెళ్లి కాపి తీసి తాజా దైవవాణి ఏమైనదో చూచుట నా కార్యము, నా అలవాటుగా యుండెను. లేదా మస్జిద్‌నకు చేరి స్వయముగా వారి పవిత్ర నోటితో వినేవారము.

తమ విశ్వాసమును మరింత మెరుగు పరచుటకు, దృడపరచుటకు, దీని శుభములను పొందుటకు, హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను విశ్వసించుటకు అనుగ్రహించినందుకు అల్లాహ్ తాలాను ప్రశింసించుటకు ఈ ఉత్సాహము యుండెడిది. కొన్ని సార్లు ఒక అనుచరుని ఉపస్థితిలో దైవవాణి అందెడిది. ఆ అదృష్టవంతుడు కూడ దైవవాణిని వినేది. కొన్ని సార్లు ప్రక్కన కూర్చున్నవారు కూడ వినేది. ఇటువంటి ఒక సప్పురుషుని విషయమును ప్రస్తావించుచు హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ (రజి) ఇట్లనిరి. నాకు గుర్తున్నదేమనగా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ఒక దైవవాణి **అర్రహా**తో ప్రారంభమగును. అది ఒక రుకుకు సమానంగా యున్నది. హజ్రత్ గారికి మూత్ర పిండములలో నొప్పి యున్నప్పుడు అది అవతరించినది. సయ్యద్ ఫజల్ షాహ్ గారు వారికి సేవచేయుచుండిరి. వారు ప్రత్యేక విశిష్టత కలిగియుండిరి. అనగా వారు ఉపస్థితులై పాదములు నొక్కుచుండగా హజ్రత్ గారికి దైవవాణి అందెను. దైవవాణి కూడ ఎటువంటిదనగా కొన్ని సార్లు వారి నోటి ద్వారా బయటికి కూడ వినిపించేది. వీరు ప్రస్తావించుచున్న దైవవాణి మిర్జా ఇమామ్ దీన్ మొ॥ వారు గోడ నిర్మించి దారిని మూసివేసిన వాజ్యమునకు చెందిన సంఘటన గురించి యుండెను. న్యాయస్థానములో ప్రవేశపెట్టబడిన దస్తావేజుల ప్రకారము వ్యతిరేకుల పక్షమున తీర్పు వెలువడే అవకాశము కనిపించుచుండెను. త్వరగా వాజ్యము ముగియునని కూడ వారు చెప్పుకొను చుండిరి. కాని అల్లాహ్ తాలా వారికి తెలిపినట్లే జరిగినది. చివరలో దస్తావేజులలో ఒక సాక్ష్యము లభించెను. దాని ప్రకారముగా మిర్జా ఇమామ్ దీన్ గారితో పాటు హజ్రత్ మిర్జా గులాం ముర్తజా గారు అనగా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తండ్రి కూడ భాగస్వాములుగా తేలిరి. కనుక న్యాయస్థానము వారి పక్షమున తీర్పు చెప్పి, గోడను కూల్చివేయాలని ఆదేశించెను. ఈ దైవవాణి కూడ ఎంతో అద్భుతమైనది. ఈ దైవవాణి గొప్పగా పూర్తి అయినది. దీనిని వారు వివిధ సందర్భములలో ప్రస్తావించిరి. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సమావేశములను ప్రస్తావించుచు హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ (రజి) ఇట్లనిరి. మేము హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంతో స్వయముగా విన్న పదములు ఇప్పటికి మా చెవులలో మారుమ్రోగుచున్నవి. నేను చిన్నగున్నను హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సమావేశములో కూర్చొని వారి మాటలను వినే అలవాటు నాకుండెను. మేము ఈ సమావేశములలో ఎన్ని విషయములను వినినమనగా వారి పుస్తకములను చదివినప్పుడు అన్ని విషయములను గతములోనే విన్నామని అనిపించును. పగలు రాసినదంతయు సా॥ సమావేశములలో ప్రస్తావించుట వారి అలవాటుగా యుండెను. అందుకే వారి మాటలన్ని మాకు గుర్తున్నవి. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం అభీష్టము, వారి బోధనకు అనుగుణమైన విషయములను మేము అర్థము చేసకొంటిమి.

నిజమైన విశ్వాసమును ప్రస్తావించుచు వారొక చోట ఇట్లనిరి. ఒక బిడ్డ సేవ కొరకు తల్లికి నిదర్శనములు ఇచ్చుచు నీవు సేవ చేయనిచో కుటుంబ వ్యవస్థ అస్థవ్యస్థమగును, అట్లగును, ఇట్లగును అని చెప్పబడినచో ఈ నిదర్శనములు ఒక్క నిమిషం కొరకు కూడ ప్రభావితము కావు. నిదర్శనములతో తల్లిని బిడ్డ సేవకు ఒప్పించలేము. ఆమె హృదయములో నున్న సేవా దృక్పథంతోనే ఆమె సేవ చేయును. అందుకే హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనేవారు. అనుభవపూర్వక విశ్వాసమే తప్పిదముల నుండి రక్షించును. సాకులతో పని తీసుకునేవారు అడుగడుగున నిలిచి ఫలానా ఆదేశమెందుకు ఇచ్చినారు, ఫలానా పని ఎందుకు చేయమన్నారని అందురు. వారు కొన్ని సార్లు మోసపోవుదరు. వారి వద్ద నున్న విశ్వాసము కూడ నిర్వీర్యమైపోవును. కాని సంపూర్ణ విశ్వాసి తన విశ్వాసమును అనుభవముతో ఏర్పరచుకొనును. అతడు ఇతరుల నిదర్శనములను వినును, కాని వారి విమర్శల ప్రభావమును స్వీకరించడు. ఎందుకనగా అతడు అల్లాహ్ తాలాను తన ఆధ్యాత్మిక కనులతో చూచియుండును. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం అనుచరులైన మున్షి అరూడె ఖాన్ గారి ఉదాహరణ వారిచ్చిరి. వారి ఒక సంగటన నాకు గుర్తున్నది. నేనింతకు ముందు కూడ ఒక సారి ప్రస్తావించినాను. మరో సారి తెలుపుచున్నాను. ఒక సారి మౌల్వీ సనావుల్లాహ్ గారి ఉపన్యాసము మీరు విన్నచో మిర్జా గారు సత్యవంతులో కాదో మీకు తెలిసిపోవునని నాతో ప్రజలు అనేవారు. కనుక నేనొక సారి మౌల్వీ సనావుల్లాహ్ గారి ఉపన్యాసము విన్నాను. ఇన్ని నిదర్శనముల తరువాత కూడ మిర్జా గారిని సత్యవంతులని నమ్మవచ్చునా అని ప్రజలనిరి. నేను వారికిట్లు సమాధానమిత్తిని. నేను వారి ముఖమును చూచినాను. వారి ముఖము చూచిన తరువాత మౌల్వీ సనావుల్లాహ్ గారు రెండు సం॥లు కూడ ఉపన్యాసము చేసినా వారి ఉపన్యాస ప్రభావము నాపై ఏమాత్రం పడదు. అది అసత్యుని ముఖమని నేను చెప్పలేను. నిస్సందేహముగా వారి విమర్శలకు సమాధానంగా నాకు ఏమియును తోచకపోయినను మిర్జా గారు సత్యవంతులనే అందును. సంపూర్ణ విశ్వాసికి కారణము తెలియుట అవసరం లేదు. ఎందుకనగా అతని విశ్వాసము వివేకము వలన కాక అనుభవముపై యుండును.

మున్షి అరూడె ఖాన్ గారి సంఘటన తెలుపుట అనివార్యమైనది. ఎందుకనగా మనము అల్లాహ్ తాలాను ఆధ్యాత్మిక నేత్రముతో చూడుటకు ప్రయత్నించవలెను. అల్లాహ్ తాలాతో సంబంధమును పెంచడంతోనే ఇది సాధ్యమగును. ఈ కాలములో ప్రపంచ సంస్కరణ కొరకు అల్లాహ్ తాలా వారిని పంపినాడని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంపై నమ్మకముండడంతోనే సత్యమగును. ఇది సమయపు అవసరము. సమయము కోరుచున్నది. అనగా ఈ కాలములో ఒక సంస్కర్త రావలసియుండెను, మసీహ్ మౌవూద్ రావలసియుండెను. ప్రపంచ స్థితియే హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం సత్యమునకు సాక్ష్యము. ఈ మార్గభ్రష్టమైన కాలము గురించి ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం భవిష్యవాణీలు యున్నందున వేరే నిదర్శనముల అవసరమే లేదు. అల్లాహ్ తాలాతో సంబంధముంటేనే దేవుని భక్తి కలుగును. అప్పుడు మహిమలు లేదా నిదర్శనముల అవసరముండదు. మహిమలను అడిగే అవసరముండదు. కాలపు అవసరము, వారి జీవిత ప్రతి క్షణం వారి సత్యమునకు నిదర్శనము. కనుక మనము ఈ విషయమును అనుక్షణం గుర్తుంచుకొనుచు మన విశ్వాసములను దృఢపరచుకోవలెను. ఈ కాలపు అవసర విషయము ఇతర ముస్లిములకు కూడ తెలిసేటట్లు అల్లాహ్ తాలా చేయుగాక! తద్వారా వారు కూడ కాలపు ఇమామ్‌ను విశ్వసింతురు. హజ్రత్ మున్షి అరూడె ఖాన్ గారి వినమ్రతను ప్రస్తావించుచు హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ (రజి) ఇట్లనిరి. మున్షి గారు ప్రతి నెల ఒక్క సారి తప్పక ఖాదియాన్ వచ్చేవారు. వారు ఖాదియాన్ వచ్చే రోజు వారి కార్యాలయ అధికారి మున్షి గారు నేడు ఖాదియాన్ వెళ్లుచున్నందున నేటి పని తొందరగా ముగియవలెను, వారు వెళ్లలేక పోయినచో వారి హృదయము నుండి ఎటువంటి ఆహ్ వెలువడుననగా నేను నాశనమైపోవుదునని అనేవారు. ఈ విధముగా వారు సదా సమయం కాగానే పంపించేవారు. అధికారి హిందూ అయినను వారి పుణ్యము, ధర్మబద్ధత, దుఆల ఆమోద ప్రభావము ఎంత యుండెననగా అతడు స్వయముగా ఖాదియాన్ వెళ్లుటకు వారి కొరకు సమయము కేటాయించేది. మీరు ఖాదియాన్ వెళ్లలేక పోయినచో మీ హృదయము నుండి వెలువడే ఆహ్‌తో నేను రక్షింపబడలేనని అనేవారు.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ముఖమును చూచిన ఈ సజ్జనుల ప్రభవాము ఇతరులపై ఇట్లుండెను. వారు వినమ్రతలో చాలా ముందుండిరి. అల్లాహ్ తాలాతో వారికి ఒక సంబంధముండెను. హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ (రజి) ఇట్లనిరి. మానవుని సంబంధము అల్లాహ్ తాలాతో యున్నట్లే అతడు అతనితో వ్యవహరించును. మానవుడు ఏ విధముగా అతని కొరకు తన హృదయమును కరిగించునో అదే విధముగా అల్లాహ్ తాలా అతనితో వ్యవహరించును. ప్రపంచము అతన్ని దండించును, దూషించును, తొక్కుటకు ప్రయత్నించును. కాని అతడు ప్రతి సారి తొక్కబడిన తరువాత బంతి వలె పైకి ఎదుగును. ఇటుటవంటి విశ్వాసులను అన్ని రకాల ఆటంకములున్నను అల్లాహ్ తాలా ముందుకు పంపును. అబివృద్ధి చేయు జమాఅత్ ఇదే. ఇటువంటి విశ్వాసమును కల్పించుకొనవలెను. తమ హృదయములను ఇలా చేసుకొనుము. ఇటువంటి ప్రేమను సంస్థ కొరకు పుట్టించుకొనుము. అప్పుడు అల్లాహ్ తాలా ఎలా పెంచునో గమనించుము. అల్లాహ్‌కు అంకితమైన వారు యాచించవలసిన అవసరం లేదు. హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ (రజి) ఇట్లనిరి. దుఆ చేయరని దీని భావము కాదు. అప్పుడప్పుడు విశ్వాసులపై ఇటువంటి స్థితులు వచ్చును. ఈ సంబంధము వలన కొందరు అల్లాహ్ తాలాతో గారాబము చేయుచు అల్లాహ్ తాలా స్వయముగా మా అవసరాలను తీర్చునని అందురు. కాని ఈ స్థాయి ఉచితముగానే లభించదు. మీరు కూర్చొనియుండి, తమ హృదయములలో ప్రేమను పుట్టించక పోయి, నమాజులలో భక్తి కలిగించుకోకున్నను, దాన ధర్మములు, చందాలలో నిర్లక్ష్యము వహించినను, అబద్ధము, మోసము చేసినను అల్లాహ్ తాలా ప్రత్యేక శుభమునకు వారసులగుదురని భావించకూడదు. అల్లాహ్ తాలా ప్రపంచమును వినాశనము నుండి రక్షించుగాక! ఇవే కాక గత కొన్ని సం॥లలో కొన్ని జాగ్రత్తలు వహించవలెనని జమాఅత్‌కు సూచించితిని. అటు కూడ దృష్టి సారించుము. ప్రపంచమును వినాశనము వైపు తీసుకెళ్లకూడదని అల్లాహ్ తాలా ప్రభుత్వములకు వివేకము ప్రసాదించుగాక! (ఆమీన్)

Printed & Published by: Jameel Ahmed Nasir on behalf of Nigran Board of Badar, at Fazle-Umar Printing Press Qadina, Harchowal Road, Qadian
Distt: Gurdaspur-143516, Punjab, India. And published at office of the Weekly Badar Moh-Ahmadiyya, Harchowal Road P.o:Qadian Distt:Gsp-143516, Punjab.India.Editor: Syed Rasool Niyaz